ప్రజాశక్తి

బుధవారం 31 డిసెంబర్ 2025 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

'ప్రకాశం'లో 28 మండలాలు

జీవో ఎంఎస్. నెం.523 జారీ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

28 మండలాలతో ప్రకాశం జిల్లాను పునర్వ్యవస్థీకరిస్తూ ప్రభుత్వం మంగళవారం జిఓ ఎంఎస్. నెం.523ను జారీ చేసినట్లు కలెక్టర్ పి.రాజాబాబు ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 29న జరిగిన రాష్ట్ర కేబినెట్‌లో ఏపీ జిల్లాల పునర్విభజన ప్రతిపాదనలకు ఆమోదం తెలపడంతో శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా పరిధిలోని కందుకూరు నియోజక వర్గాన్ని, బాపట్ల జిల్లాలోని అద్దంకి నియోజక వర్గాన్ని ప్రకాశం జిల్లాలో చేరుస్తూ జీవో ఇచ్చినట్లు పేర్కొన్నారు. కందుకూరు, లింగసముద్రం, గుడ్లూరు, ఉలవపాడు, వలేటివారిపాలెం, మర్రిపూడి, పొన్నలూరు మండలాలతో కూడిన కందుకూరు రెవెన్యూ డివిజన్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఒంగోలు రెవెన్యూ డివిజన్లో కొండపి, జరుగుమల్లి, సింగరాయకొండ, ఒంగోలు అర్బన్, ఒంగోలు రూరల్, కొత్తపట్నం, సంతనూతలపాడు, నాగులుప్పలపాడు, మద్దిపాడు, చీమకుర్తి, టంగుటూరు మండలాలు ఉంటాయని పేర్కొన్నారు. కొరిసపాడు, జే పంగలూరు, అద్దంకి, బల్లికురవ, సంతమాగులూరు, ముండ్లమూరు, తాళ్ళూరు, దర్శి, దొనకొండ, కురిచేడు మండలాలతో అద్దంకి రెవెన్యూ డివిజన్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు.

నేడు పింఛన్లు పంపిణీ

- జిల్లాలో 2,25,485 మందికి పంపిణీ చేసేందుకు చర్యలు
- బాపట్ల కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్

8లో

ఎదురుచూపులకు తెర

- నెరవేరిన పశ్చిమ ప్రాంత వాసుల కల
- నేటి నుంచి 'మార్కాపురం జిల్లా' పాలన
- జీవో నెం. 524 జారీ చేసిన ప్రభుత్వం
- ఇన్‌ఛార్జి కలెక్టర్‌గా రాజాబాబు



ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో, మార్కాపురం

ఏడాది చివర్లో జరిగిన అనేక పరిణామాలు జ్ఞాపకాలుగా మిగిలిపోనున్నాయి. ముఖ్యంగా జిల్లాల పునర్విభజన ప్రక్రియలో ప్రజల ఆకాంక్షలు తీరుతున్నాయి. చేర్పులు, మార్పులతో కొత్త పాలనా వ్యవస్థల్లోకి చేరుతున్నారు. మార్కాపురం జిల్లా వాసుల కల నెరవేరింది. ఇప్పటివరకూ ప్రకాశంలోనే ఉన్నారు. 1972 నుంచి ఇదే జిల్లాలో ఉన్న పశ్చిమప్రాంత వాసులు ఇక నుంచి కొత్త జిల్లా పాలనలోకి వెళుతున్నారు. అక్కడ పాలనకు అంతా సిద్ధమైంది. బుధవారం నాడు గజిట్ విడుదల చేశారు. బుధవారం నుంచి మార్కాపురం జిల్లా ఏర్పాటు కానున్నట్లు జీవో నెం.524ను ప్రభుత్వం జారీ చేసింది. మార్కాపురం ఇన్‌ఛార్జి కలెక్టర్‌గా ప్రకాశం కలెక్టర్ రాజాబాబు ఉండనున్నట్లు అధికారులు తెలిపారు. ఇక అద్దంకి, కందుకూరు ప్రజానీకం ఎప్పుడా.. ఎప్పుడా.. అని ఎదురుచూస్తోన్న పరిస్థితికి కూడా ముగింపు పలికినట్లే.. జనవరి నుంచి ప్రకాశంలో విలీనం కానున్నారు. ఏడాదిన్నరగా విలీనం కోసం ఎదురు చూస్తున్నారు. అంతకుముందు ▶ 3లో

21 మండలాలతో 'మార్కాపురం జిల్లా'

నూతనంగా ఏర్పడిన మార్కాపురం జిల్లాలో కనిగిరి, యర్రగొండపాలెం, మార్కాపురం, గిద్దలూరు నియోజకవర్గాలు ఉంటాయి. వీటి పరిధిలో 21 మండలాలు ఉన్నాయి. మార్కాపురం జిల్లా పరిధిలో కనిగిరి నియోజకవర్గంలోని సిఎస్‌పురం, పామూరు, హనుమంతునిపాడు, వెలిగండ్ల, కనిగిరి, పి.సి.పల్లి, యర్రగొండపాలెం నియోజకవర్గంలోని పెద్దదోర్నాల, త్రిపురాంతకం, పుల్లలచెరువు, యర్రగొండపాలెం, పెద్దారవీడు, గిద్దలూరు నియోజకవర్గంలోని అర్ధవీడు, కంభం, బేస్తవారిపేట, రాచర్ల, కొమరోలు, గిద్దలూరు, మార్కాపురం నియోజకవర్గంలోని తర్లుపాడు, కొనకనమిట్ల, పొదిలి, మార్కాపురం మండలాలు ఉండనున్నాయి.

నిరసన వ్యక్తం చేస్తున్న బ్యాంకు ఉద్యోగులు

బ్యాంకు ఉద్యోగుల నిరసన

ప్రజాశక్తి-మార్కాపురం

ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో పనిచేసే ఉద్యోగులకు వారానికి ఐదు రోజుల పని దినాలు కావాలని, వాటిని ప్రభుత్వం త్వరితగతిన పరిష్కరించాలని, తద్వారా ఉద్యోగులపై పని భారం తగ్గించాలని కోరుతూ యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంకింగ్ యూనియన్స్ ఆధ్వర్యంలో మార్కాపురం పట్టణంలోని భారతీయ స్టేట్ బ్యాంక్ మెయిన్ బ్రాంచ్ ఎదుట నిరసన తెలిపారు. మంగళవారం సాయంత్రం జరిగిన ఈ నిరసనలో పట్టణంలోని అన్ని బ్యాంకుల ఉద్యోగులు పాల్గొన్నారు. సమస్యల పరిష్కారం కోసం జనవరి మూడో వారంలో తలపెట్టిన సమ్మెను జయప్రదం చేయాలని బ్యాంకు ఉద్యోగ సంఘాల నేతలు విజ్ఞప్తి చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో మార్కాపురం ఎస్‌బిఐ యూనియన్ నాయకులు రాజానాయక్, రమణారెడ్డి, కొత్తేర్వ కాశిరెడ్డి, గౌస్‌బాషా, మస్తాన్‌వలి, ఫణి, శివాంజనేయరెడ్డి, రాఘవేంద్ర, షరీఫ్, గీతాంజలి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నాయకులు దయాకర్, కరూర్ వైశ్యాబ్యాంక్ నాయకులు హరి, బ్యాంక్ ఆఫ్ బరోడా నాయకులు అశోక్, ఇండియన్ బ్యాంక్ నాయకులు వేణు, బ్యాంక్ ఆఫ్ ఇండియా నాయకులు మోహనరావు, కెనరా బ్యాంక్ నాయకులు సురేంద్ర, పలు బ్యాంకుల ఉద్యోగులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ సివిల్ జడ్జి జూనియర్ డివిజన్ వారి కోర్టు: మార్కాపురం

ఓ.ఎస్. 333/ 2025

కనమర్లపూడి ప్రకాశరావు ..... వాది

వర్సెస్

కాకర్ల వెంకటనారాయణ .... ప్రతివాది

టు,
కాకర్ల వెంకటనారాయణ, తండ్రి: లేట్ కాశయ్య
వయసు: 40 సం॥లు, హిందూ, వ్యాపారి,
నివాసం: మాల్యవంతునిపాడు గ్రామం,
మార్కాపురం మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలో ప్రతివాది హాజరు నిమిత్తం పై కోర్టు వారు మీకు నోటీసులు పంపించిననూ జారీ కానందున శ్రీ కోర్టు వారు నీ నోటీసు నిమిత్తం వాయిదా 22-01-2026వ తేదీన ఉన్నది. కావున కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం నీ హాజరు కొరకు పేపర్ పబ్లికేషన్ వేయటం జరిగినది. కావున పై తేదీన ఉదయం 10:30 గంటలకు నీవు స్వయముగా గానీ లేదా ప్లీడర్ ద్వారా గానీ పై కోర్టు ఎదుట హాజరై నీఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనగలరు. లేని యెడల నీపరోక్షమున తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియ జేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వులతో //

వాయిదా: 22-01-2026

పైడిమర్రి రామచంద్ర,
ఎం.బి.ఎ., ఎల్.ఎల్.బి.
అడ్వకేట్, మార్కాపురం,
సెల్: 9392025215.

దావా సమను

మహారాజశ్రీ

మార్కాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S. No. 332/2025

Nune Veera Narayana Reddy .... Plaintiff

Vs

Manne Sri Venkata Siva Durga Anjali Devi @ Anjali Devi .... Defendant

To :
Manne Sri Venkata Siva Durga Anjali Devi @ Anjali Devi,
Aged 56 years, W/o. Kuppu Swamy,
R/o. D.No.2-47-A, Dilavar Street,
Yerragondapalem Village and Mandal,
Prakasam District.

పై నెంబరు దావా పరిహారం నిమిత్తం అనగా నీవు 20-10-2014వ తేదీన వాది వద్దరూ. 2,32,000/-లు తీసుకొని రూ.2/-లు వడ్డీ ప్రకారం చెల్లించేలాగున ప్లయింటు షెడ్యూలు ఆస్తిని వాది పేర Registered Simple Mortgage Deed వ్రాయించి ఇచ్చి ఉన్నావు. సదరు Registered Simple Mortgage Deed తాలూకు బాకీని నీవు చెల్లించనందున వాది నీ పైన పై కోర్టులో, పై నెంబరున దావాను దాఖలు చేసియున్నాడు. ఇందు విషయమై నీకు పలుమార్లు దావా సమన్లు పంపగా, అవి నీకు మట్టని కారణము చేత, ఈ దినపత్రిక దావా సమను ద్వారా నీకు తెలియజేయునది ఏమనగా 19-01-2026వ తేదీన ఉదయం 10:30 గంటలకు పై కోర్టులో నీవు స్వయముగా గానీ, అడ్వకేట్ ద్వారా గానీ హాజరై నీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తెలియజేసుకొనవలసినది. లేని యెడల నీ పరోక్షమందు దావాను విచారించి తీర్మానించ బడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా: 19-01-2026

మార్కాపురం **ఇ.శారద,**
అడ్వకేట్, మార్కాపురం.

దావా సమను

మహారాజశ్రీ

మార్కాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S. No. 195/2023

Singapogu Deva Krupa Giri Rao..Plaintiff

Vs

Nalluri Anjaneyulu .... Defendant

To :
Nalluri Anjaneyulu,
Aged about 50 years,
S/o. Nageswararao, M/s Anjaneya Spun pipes, Opp. UPP Government School,
Thimmayapalem Village & Post, Addanki Mandal, Prakasam District.

పై నెంబరు దావా పరిహారం నిమిత్తం, అనగా నీవు Margadarsi Chits, Ongole నందు రూ.5,00,000-00లు తీసుకొన్న subscriber గా ఉన్న సందర్భంలో వాది 5వ guarantor గా ఉన్నాడు. అయితే నీవు instalments చెల్లించుట లో విఫలమైనందున చిట్ ఫండ్ కంపెనీకి సదరు instalments వాది చెల్లించనందున, ఆ విధముగా నీవు రూ.3,71,563-00 అనగా దావా మొత్తం నీవు వాదికి చెల్లించవలసియున్నది. పైకోర్టులో, పై నెంబరున వాది నీమీద దావా దాఖలు చేసి యున్నాడు. ఇందు విషయమై నీకు పలుమార్లు దావా సమన్లు పంపగా, అవి నీకు ముట్టని కారణము చేత, ఈ దినపత్రిక దావా సమను ద్వారా నీకు తెలియ జేయునది ఏమనగా 09-01-2026వ తేదీన ఉదయం 10:30 గంటలకు పై కోర్టులో నీవు స్వయముగా గానీ, అడ్వకేట్ ద్వారా గానీ హాజరై నీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తెలియజేసు కొనవలసినది. లేని యెడల నీ పరోక్షమందు దావాను విచారించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా: 09-01-2026

మార్కాపురం **కె.వి.అంబేద్కర్,**
అడ్వకేట్, మార్కాపురం.

అన్నా క్యాంటీన్‌ను తనిఖీ చేసిన కమిషనర్

నాణ్యమైన ఆహారం అందజేయాలని ఆదేశం

ప్రజాశక్తి-గిద్దలూరు

నిరుపేదలకు 5 రూపాయలకే కడుపు నింపేందుకు ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్‌లో పరిసరాల శుభ్రతకు, నాణ్యమైన ఆహారం తయారీకి ప్రాధాన్యం ఇవ్వాలని మున్సిపల్ కమిషనర్ రమణబాబు అన్నారు. మంగళవారం స్థానిక అన్న క్యాంటీన్‌ను కమిషనర్ రమణబాబు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అన్న క్యాంటీన్లో ఉదయం పూట ఏర్పాటు చేసిన అల్పాహారాన్ని రుచి చూసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అన్న క్యాంటీన్లో ఆహారం తీసుకుంటున్న పలువురు ప్రజలను పలకరించి క్యాంటీన్ వసతుల గురించి, ఆహారం నాణ్యత గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అన్న క్యాంటీన్ అందిస్తున్న టిఫిన్, భోజనానికి రోజుకు ఎంతమంది వస్తున్నారు తదితర వివరాలు సేకరించారు. పేదల కోసం తయారు చేసే ఆహారం రుచిగా, శుచిగా నిబంధనలకు లోబడి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో పలువురు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

మహారాజశ్రీ రేపల్లె సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టు

ఐ.పి నెం.18/2025

Between:

మల్లిపెద్ది రజిత ....పిటీషనర్

Vs

1. చదలవాడ అరుణ కుమారి
2. తుమ్మల వెంకట శివనాగ శ్రీధర్
3. తుమ్మల సతీష్
4. తుమ్మల శివనాగేశ్వర రావు........ రెస్పాండెంట్స్

ఈ నెంబరు ఐ.పి ను క్రెడిటార్స్ వార్డ్స్ యాక్టు నిమిత్తం పిటీషనరు కోర్టులో దాఖలు చేయగా సదరు కోర్టువారి జనరల్ నోటీసు నిమిత్తం పేపరు ప్రకటన ద్వారా తెలియజేయునది. ది.20-01-2026వ తేదీకి వాయిదా వేసియున్నారు. సదరు 1వ రెస్పాండెంటు 2వ,3వ,4వ రెస్పాండెంట్లకు ఈ క్రింది తెలిపిన షెడ్యూలు ఆస్తిని అమ్మియున్నారు. సదరు అమ్మకము చెల్లదని పిటీషనరు కోర్టులో క్రెడిటార్స్ వార్డ్స్ యాక్టు నిమిత్తం ఐ.పి దాఖలు చేసియున్నారు. కనుక సదరు షెడ్యూలు ఆస్తిపై ఎవరికైనా ఎటువంటి ఆక్షేపణలు ఉన్న యెడల సదరు వాయిదా నాడు అనగా ది.20-01-2026వ తేదీన పై కోర్టువారి ఎదుట ఉదయం గం.10.30ని.లకు హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పరోక్షమున తీర్మానించబడును.

A-SCHEDULE

Item 1:- Bapatla Dt., Repalle Sub-Dt., Bhattiprolu Mandal, Oleru Gram Panchayat Area, Thrupupalem(V), H/o Oleru in R.S.No.463/4 an extent of Ac 0-10 cents or 484 Sq Yds of vacant site situated near by Door No.5-110 bounded by:-
East : site of Chadalavada Aruna Kumari
South: Sarkar road
West: site of Tummala Venkata Siva Naga Sridhar etc.
North: Land of Vemulapalli Rajabapaiah, Sunkara Rajyalakshmi
Within the above boundaries an extent of Ac.0-10 cents or 484 Sq. Yds, or 404.624 Sq.Mts. of vacant site only.
Item-2:- Bapatla Dt., Repalle Sub-Dt., Bhattiprolu mandal, Oleru Gram Panchayat Area, Thrupupalem(V), H/o Oleru. In R.S.No.463/5 an extent of Ac.0-17 cents or 822.8 Sq. Yds. of vacant site situated near by Door no 5-110 bounded by :-
East: Remaining site of Chadalavada Aruna Kumari
South: Sarkar road
West: Above 1 item site
North: land of Vemmulapalli Rajabapaiah, Sunkara Rajyalakshmi
Within the above bounderies an extent of Ac.0-17 cents or 822.8 Sq. Yds. or 687.860 Sq.Mts. of vacant site only.
Item-3:- Bapatla Dt., Repalle Sub-Dt., Bhattiprolu mandal, Oleru Gram Panchayat Area, Thrupupalem(V), H/o Oleru: In R.S.No.463/6 an extent of Ac.0-03 cents or 145.2 Sq. Yds of vacant site situated near by Door no.5-110 bounded by:-
East: site of Chadalavada Aruna Kumari & site of Mahammad Rahamtulla
South: Sarkar road
West: Above 2nd item site
North: land of Vemulapalli Rajabapaiah, Sunkara Rajyalakshmi
Within the above boundaries an extent of Ac.0-03 cents or 145.2 Sq. Yds. or 121.387 Sq.Mts. of vacant site only. Total extent of above three items is Ac.0-30 cents or 1452 Sq. Yds of vacant site with all easement rights.

B-SCHEDULE

Bapatia Dt., Repalle Sub-Dt., Bhattiprolu Mandal, Oleru Gram Panchayat Area, Thrupupalem(V), H/o Oleru: In R.S. No.463/4 an extent of Ac 0-30 cents or 1452 Sq Yds of vacant site situated near by Door No.5-110 bounded by:-
East: site of Tummala Venkata Siva Naga Sridhar etc.
South: Sarkar road
West: Land of Vemulapalli Muralikrishna etc.
North: Land of Vemulapalli Rajabapaiah, Sunkara Rajyalakshmi
Within the above boundaries an extent of Ac.0-30 cents or 1452 Sq. Yds. or 1213.872 Sq.Mts, of vacant site with all easement rights only.

D.S. Hari Kumar
Advocate for Petitioner
Cell No.9866110854.

మహారాజశ్రీ రేపల్లె సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టు

ఐ.పి నెం. 19/2025

Between:

మల్లిపెద్ది కిశోర్ కుమార్ .... పిటీషనర్

Vs

1. చదలవాడ అరుణ కుమారి.
2. తుమ్మల వెంకట శివనాగ శ్రీధర్
3. తుమ్మల సతీష్
4. తుమ్మల శివనాగేశ్వర రావు........రెస్పాండెంట్స్

ఈ నెంబరు ఐ.పి ను క్రెడిటార్స్ వార్డ్స్ యాక్టు నిమిత్తం పిటీషనరు కోర్టులో దాఖలు చేయగా సదరు కోర్టువారి జనరల్ నోటీసు నిమిత్తం పేపరు ప్రకటన ద్వారా తెలియజేయునది. ది.20-01-2026వ తేదీకి వాయిదా వేసియున్నారు. సదరు 1వ రెస్పాండెంటు 2వ,3,వ,4వ రెస్పాండెంట్లకు ఈ క్రింది తెలిపిన షెడ్యూలు ఆస్తిని అమ్మియున్నారు. సదరు అమ్మకము చెల్లదని పిటీషనరు కోర్టులో క్రెడిటార్స్ వార్డ్స్ యాక్టు నిమిత్తం ఐ.పి దాఖలు చేసియున్నారు. కనుక సదరు షెడ్యూలు ఆస్తిపై ఎవరికైనా ఎటువంటి అక్షేపణలు ఉన్న యెడల సదరు వాయిదా నాడు అనగా ది.20-01-2026వ తేదీన పై కోర్టువారి ఎదుట ఉదయం గం.10.30ని.లకు హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పరోక్షమున తీర్మానించబడును.

A-SCHEDULE

Item 1: Bapatla Dt., Repalle Sub-Dt., Bhattiprolu Mandal, Oleru Gram Panchayat Area, Thrupupalem(V), H/o Oleru in R.S.No.463/4 an extent of Ac 0-10 cents or 484 Sq Yds of vacant site situated near by Door No.5-110 bounded by:-
East: site of Chadalavada Aruna Kumari
South: Sarkar road
West: site of Tummala Venkata Siva Naga Sridhar etc.
North: Land of Vemulapalli Rajabapaiah, Sunkara Rajyalakshmi
Within the above boundaries an extent of Ac.0-10 cents or 484 Sq. Yds, or 404.624 Sq.Mts. of vacant site only.
Item-2- Bapatia Dt., Repalle Sub-Dt., Bhattiprolu mandal, Oleru Gram Panchayat Area, Thrupupalem(V), H/o Oleru. In R.S.No.463/5 an extent of Ac.0-17 cents or 822.8 Sq. Yds. of vacant site situated near by Door no 5-110 bounded by:-
East : Remaining site of Chadalavada Aruna Kumari
South: Sarkar road
West: Above 1 item site
North: land of Vemulapalli Rajabapaiah, Sunkara Rajyalakshmi
Within the above bounderies an extent of Ac.0-17 cents or 822.8 Sq. Yds. or 687.860 Sq.Mts. of vacant site only.
Item-3: Bapatla Dt., Repalle Sub-Dt., Bhattiprolu mandal, Oleru Gram Panchayat Area, Thrupupalem(V), H/o Oleru: In R.S.No.463/6 an extent of Ac.0-03 cents or 145.2 Sq. Yds of vacant site situated near by Door no.5-110 bounded by:-
East : site of Chadalavada Aruna Kumari & site of Mahammad Rahamtulla
South: Sarkar road
West: Above 2nd item site
North: land of Vemulapalli Rajabapaiah, Sunkara Rajyalakshmi
Within the above boundaries an extent of Ac.0-03 cents or 145.2 Sq. Yds. or 121.387 Sq.Mts. of vacant site only.
Total extent of above three items is Ac.0-30 cents or 1452 Sq. Yds of vacant site with all easement rights.

B-SCHEDULE

Bapatla Dt., Repalle Sub-Dt., Bhattiprolu Mandal, Oleru Gram Panchayat Area, Thrupupalem(V), H/o Oleru: In R.S.No.463/4 an extent of Ac 0-30 cents or 1452 Sq Yds of vacant site situated near by Door No.5-110 bounded by:-
East : site of Tummala Venkata Siva Naga Sridhar etc.
South : Sarkar road
West : Land of Vemulapalli Muralikrishna etc.
North: Land of Vemulapalli Rajabapaiah, Sunkara Rajyalakshmi
Within the above boundaries an extent of Ac.0-30 cents or 1452 Sq. Yds. or 1213.872 Sq.Mts. of vacant site with all easement rights only.

D.S. Hari Kumar
Advocate for Petitioner
Cell No.9866110854.

మహారాజశ్రీ రేపల్లె సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టు

ఐ.పి.నెం. 20/2025

Between:

పర్చూరి రేష్మ ....పిటీషనర్

Vs

1. చదలవాడ అరుణ కుమారి
2. తుమ్మల వెంకట శివనాగ శ్రీధర్
3. తుమ్మల సతీష్
4. తుమ్మల శివనాగేశ్వర రావు ...... రెస్పాండెంట్స్

ఈ నెంబరు ఐ.పిను క్రెడిటార్స్ వార్డ్స్ యాక్టు నిమిత్తం పిటీషనరు కోర్టులో దాఖలు చేయగా సదరు కోర్టువారి జనరల్ నోటీసు నిమిత్తం పేపరు ప్రకటన ద్వారా తెలియజేయునది. ది.20-01-2026వ తేదీకి వాయిదా వేసియున్నారు. సదరు 1వ రెస్పాండెంటు 2వ,3వ,4వ రెస్పాండెంట్లకు ఈ క్రింది తెలిపిన షెడ్యూలు ఆస్తిని అమ్మియున్నారు. సదరు అమ్మకము చెల్లదని పిటీషనరు కోర్టులో క్రెడిటార్స్ వార్డ్స్ యాక్టు నిమిత్తం ఐ.పి దాఖలు చేసియున్నారు. కనుక సదరు షెడ్యూలు ఆస్తిపై ఎవరికైనా ఎటువంటి ఆక్షేపణలు ఉన్న యెడల సదరు వాయిదా నాడు అనగా ది.20-01-2026వ తేదీన పై కోర్టువారి ఎదుట ఉదయం గం.10.30ని.లకు హాజరై ఆక్షేపణ లు తెలుపుకొనవలెను. లేని యెడల పరోక్షము న తీర్మానించబడును.

A-SCHEDULE

Item 1:- Bapatla Dt., Repalle Sub-Dt., Bhattiprolu Mandal, Oleru Gram Panchayat Area, Thrupupalem(V), H/o Oleru in R.S.No.463/4 an extent of Ac 0-10 cents or 484 Sq Yds of vacant site situated near by Door No.5-110 bounded by:-
East : site of Chadalavada Aruna Kumari
South: Sarkar road
West: site of Tummala Venkata Siva Naga Sridhar etc.
North : Land of Vemulapalli Rajabapaiah, Sunkara Rajyalakshmi Within the above boundaries an extent of Ac.0-10 cents or 484 Sq. Yds. or 404.624 Sq.Mts. of vacant site only.
item-2:- Rapatia Dt., Repalle Sub-Dt., Bhattiprolu mandal, Oleru Gram Panchayat Area, Thrupupalem(V), H/o Oleru. In R.S.No.463/5 an extent of Ac.0-17 cents or 822.8 Sq. Yds. of vacant site situated near by Door no 5-110 bounded by :-
East: Remaining site of Chadalavada Aruna Kumari
South: Sarkar road
West: Above 1 item site
North: land of Vemulapalli Rajabapaiah, Sunkara Rajyalakshmi
Within the above bounderies an extent of Ac.0-17 cents or 822.8 Sq. Yds. or 687.860 Sq.Mts. of vacant site only.
Item-3:- Bapatla Dt., Repalle Sub-Dt., Bhattiprolu mandal, Oleru Gram Panchayat Area, Thrupupalem(V), H/o Oleru: In R.S.No.463/6 an extent of Ac.0-03 cents or 145.2 Sq. Yds of vacant site situated near by Door no.5-110 bounded by:-
East: site of Chadalavada Aruna Kumari & site of Mahammad Rahamtulla
South: Sarkar road
West: Above 2nd item site
North: land of Vemulapalli Rajabapaiah, Sunkara Rajyalakshmi
Within the above boundaries an extent of Ac.0-03 cents or 145.2 Sq. Yds. or 121.387 Sq.Mts. of vacant site only.
Total extent of above three items is Ac.0-30 cents or 1452 Sq. Yds of vacant site with all easement rights.

B-SCHEDULE

Bapatla Dt., Repalle Sub-Dt., Bhattiprolu Mandal, Oleru Gram Panchayat Area, Thrupupalem(V), H/o Oleru: In R.S.No. 463/4 an extent of Ac 0-30 cents or 1452 Sq Yds of vacant site situated near by Door No.5-110 bounded by:-
East: site of Tummala Venkata Siva Naga Sridhar etc
South: Sarkar road
West: Land of Vemulapalli Muralikrishna etc.
North: Land of Vemulapalli Rajabapaiah, Sunkara Rajyalakshmi
Within the above boundaries an extent of Ac.0-30 cents or 1452 Sq. Yds. or 1213.872 Sq.Mts. of vacant site with all easement rights only.

D.S. Hari Kumar
Advocate for Petitioner
Cell No.9866110854.

ఎదురుచూపులకు తెర

(మొదటిపేజీ తరువాయి)

నెల్లూరు జిల్లాలో అనివార్యంగా గడిపారు. ఇప్పుడు కొత్త రూపాంతరానికి పయనించనున్నారు. అందరూ ఒక్కరోజు వేచిఉండాల్సిన పరిస్థితి. అందరి అనుభవాలకు, జ్ఞాపకాలకు ఆఖరిరోజుగా భావించాల్సి ఉంది. పార్టీలు, వ్యవస్థలు అన్నీ పునర్విభజనకు గురికావాల్సిందే.. రాజ్యాంగ ప్రక్రియ మేరకు అన్నీ జిల్లాల ప్రకారం విభజన జరగాల్సి ఉంది. అందరూ కసరత్తు ప్రారంభించారు. కొత్త జిల్లాల ఏర్పాటుకు అనుగుణంగా అన్ని వ్యవస్థలూ తమ కార్యకలాపాలను మార్చుకుంటున్నాయి.

ఇక 2025వ సంవత్సరం కూడా ఒక్కరోజుకే వచ్చింది. బుధవారంతో ముగియనుంది. వాస్తవానికి ఎన్నికల తర్వాత కీలకమైన దశలోకి కూటమి ప్రభుత్వం చేరిన ఏడాదిగానే భావించాలి. ఎందుకంటే ఎక్కువ హామీలు ఈ ఏడాదిలోనే అమలులోకి వచ్చాయి. సంక్షేమ పథకాలు మెజార్టీ ఈ ఏడాదిలోనే అమలుచేశారు. అభివృద్ధికి అడుగులు పడుతున్నాయి. ఇచ్చిన హామీల అమలు దిశగా పాలన సాగుతోంది. కొత్త వ్యూహాలు ముందుకు వచ్చాయి. విజన్ డాక్యుమెంట్లు తయారయ్యాయి. జిల్లా అభివృద్ధికి ప్రణాళికలపై చర్చ సాగింది. ఏం చేయాలనే దిశగా యంత్రాంగం ప్రణాళికలు రూపొందించింది. వ్యవసాయం, పారిశ్రామిక ప్రగతి, సేవారంగాల్లో వచ్చే ఆదాయాలపై అంచనా వేశారు. జిల్లా స్థూల ఉత్పత్తి పెంచేందుకు కసరత్తు చేపట్టారు. గణాంకాలు రూపొందించారు. కలెక్టర్ల సమావేశాల్లో వీటిని ప్రదర్శించారు. వీటితో పాటు వెలుగొండ ప్రాజెక్టు, జిల్లా డెయిరీ వంటి వాటిపైనా దృష్టి సారించారు. ఏఏ రంగాల్లో ఏ పనులు చేపట్టాలనే దానిపై దృష్టి పెట్టారు. అయితే నిధుల సమస్యతో ఆశించిన స్థాయిలో ప్రగతి ముందుకు సాగలేదు. పాలనపై పట్టు సాధించే దిశగా అడుగులు వేశారు. అయితే ఏడాది తర్వాత సమీక్ష చేస్తే పాలనపై ఆశించిన స్థాయిలో పట్టులేదని తేల్చారు. కలెక్టర్, ఎస్పీలను బదిలీ చేశారు. ఇప్పుడు పాలనపై ముద్ర పెరిగేలా చూస్తున్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో అగ్రభాగాన ఉన్న జిల్లా పునర్విభజన ఇప్పుడు నెరవేరింది. నియోజకవర్గాల్లో ఇచ్చిన హామీలు నెరవేరలేదు. ఇక కొన్ని విపత్తులూ ప్రజలను వేధించాయి. పాలకులకు సవాలుగా మారాయి. మొంథా తుఫాను తీవ్ర నష్టం మిగిల్చింది. ఇంతవరకూ ప్రభుత్వం నుంచి రైతులకు సాయం అందలేదు. వివిధ శాఖల పరిధిలో జరిగిన కోట్లాది రూపాయల నష్టానికి ఏమీ దక్కలేదు. పొగాకు రైతులకు గిట్టుబాటు ధరల్లేవు. ఏ పంటకూ సరైన ధరల్లేక రైతులు నష్టాలపాలయ్యారు. ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ పొదిలి రాగా రణరంగంగా మారింది. ఆ పార్టీ నేతలపై కేసులు బనాయింపు రాజకీయ వైరంగా మారింది. పొగాకు రైతుల సమస్య పక్కదారి పట్టింది. మార్కాపురం మెడికల్ కాలేజీ పిపిపి పద్ధతిలో ప్రైవేటు సంస్థలకు అప్పగించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. దీనిపై వైసిపి కోటి సంతకాల పేరుతో ఆందోళన చేపట్టింది. మహాత్మాగాంధీ పేరుతో ఉన్న ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయడాన్ని సిపిఎం, ఇతర వామపక్షాలు వ్యతిరేకించాయి. నిరసనలు తెలిపాయి. ఇక ఉద్యోగులకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదు. ఇప్పుడిప్పుడే ఆ వర్గాల్లో ప్రభుత్వంపై అసంతృప్తి వ్యక్తమవుతోంది. పేదలకు ఇచ్చిన హామీల్లో ఇళ్లస్థలాలు, టిడ్కో ఇళ్లు పూర్తి పెండింగులో ఉన్నాయి. భూ సంబంధిత సమస్యలకు కూటమి పాలనలో పరిష్కారం తక్కువగా ఉంది. 22ఏ కింద ఉన్న భూముల సమస్య తీవ్రంగా ఉంది. వీటి పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూశాఖను ప్రక్షాళన చేయాలని నిర్ణయించింది. అయితే క్షేత్రస్థాయిలో రెవెన్యూ వ్యవస్థ అంత సులువుగా భూ సమస్యలు పరిష్కరించేలా కనిపించడం లేదు. రెవెన్యూ క్లినిక్ పేరుతో ప్రత్యేక కార్యక్రమం చేపట్టారు. ఎంతమేరకు పరిష్కారం అవుతాయనేదీ చూడాలి. నేరాల పరంగా పోలీసుశాఖ గణాంకాలను వెల్లడించింది. ఈ ఏడాది తెదేపా నేత వీరయ్య చౌదరి హత్య కేసు కూటమి నేతల్లో కలవరం రేపింది. కొత్త ఏడాదిలోకి కోటి ఆశలతో అడుగుపెట్టే తరుణం. భవిష్యత్ ఎజెండాగా ఉమ్మడి ప్రకాశంలో వెలుగొండ ప్రాజెక్టు పూర్తి కీలకంగా మారింది. కొత్త జిల్లాలు ఏర్పాటైనందున మళ్లీ అభివృద్ధి వ్యూహాలు, ప్రణాళికలు అంచనాలు మారిపోనున్నాయి. ఆ మేరకు రాజకీయ సమీకరణల్లోనూ మార్పులు తథ్యంగా భావిస్తున్నారు.

గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలి : డిపిఒ

ప్రజాశక్తి-శింగరాయకొండ

గ్రామాలు పరిశుభ్రంగా ఉండేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, నూరు శాతం పన్నుల వసూలే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని జిల్లా పంచాయతీ అధికారి ఎం.వెంకటేశ్వరరావు తెలిపారు. శింగరాయకొండ గ్రామపంచాయతీలో మంగళవారం పర్యటించారు. తొలుత గ్రీన్ అంబాసిడర్లు ఇళ్లకు వెళ్లి తడి, పొడి చెత్త వేర్వేరుగా సేకరించే ప్రక్రియను పరిశీలించారు. అనంతరం ఇంటి పన్నులు నూరు శాతం వసులే లక్ష్యంగా సిబ్బంది చేస్తుందా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఇంటి పన్నులు ఆన్‌లైన్ ద్వారా చెల్లించాలని ప్రజలకు అవగాహన కల్పించేందుకు ముంద్రించిన పాంప్లేట్లను ప్రజలకు అందజేశారు. అనంతరం డంపింగ్ యార్డ్‌ను పరిశీలించారు. డిపిఒ వెంట డిప్యూటీ ఎంపిడిఒ ఆర్.రమేష్‌బాబు, ఉపసర్పంచి ఓలేటి

పాంప్లెట్ అందజేస్తున్న డిపిఒ వెంకటేశ్వరరావు

రవిశంకర్‌రెడ్డి, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు అయినాబత్తిన రాజేష్, స్వచ్ఛభారత్ కోఆర్డినేటర్ చిమటా సుధాకర్, బిల్‌కలెక్టర్ చెరుకూరి శ్రీనివాసరావు, శానిటరీ మేస్త్రి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

బూచేపల్లికి ఘన సన్మానం

ప్రజాశక్తి-శింగరాయకొండ

వైసిపి జిల్లా అధ్యక్షుడు, దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్‌ను మంగళవారం ఘనంగా సన్మానించారు. పొన్నలూరు మండలంలో ఓ కార్యక్రమానికి హాజరయ్యేందుకు వెళ్తూ మార్గమధ్యలో శింగరాయకొండలోని మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్ క్యాంపు కార్యాలయానికి వచ్చారు. ఈ సందర్భంగా వారిని గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎస్‌కె.సుల్తాన్, వైసిపి మండల అధ్యక్షుడు మసనం వెంకట్రావు, చుక్కా

బూచేపల్లిని సన్మానిస్తున్న వైసిపి నాయకులు

కిరణ్‌కుమార్, ఎస్‌కె.కరీం, షేక్ అబ్దుల్లా, షేక్ ఆబిద్‌ఆలీ, షేక్ నౌషాద్, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే లక్ష్యం : కమిషనర్

ప్రజాశక్తి- కనిగిరి

కనిగిరి మున్సిపల్ కమిషనర్‌గా పర్వతనేని శ్రీధర్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. పిడుగురాళ్ల మున్సిపాలిటీలో రెవెన్యూ ఆఫీసర్‌గా పనిచేస్తున్న శ్రీధర్‌ను కనిగిరి మున్సిపల్ కమిషనర్‌గా ప్రభుత్వం నియమించింది.కనిగిరి మున్సిపల్ కమిషనర్‌గా పనిచేసిన కష్ణ మోహన్ రెడ్డిని అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్‌గా అమరావతికి బదిలీ చేశారు. నూతన కమిషనర్‌ను మున్సిపల్ సిబ్బంది, పట్టణ ప్రముఖులు మర్యాద పూర్వకలిసి సన్మానించారు. శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కమిషనర్ శ్రీధర్ కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కలు అందజేశారు.ఈ సందర్భంగా కమిషనర్ శ్రీధర్ మాట్లాడుతూ పురపాలక సంఘం పరిధిలో నెలకొన్న సమస్యలను సమగ్రంగా గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ముఖ్యంగా రెవెన్యూ, ఇంజినీరింగ్, పారిశుధ్య విభాగాల్లో ఉన్న సమస్యలపై ప్రత్యేక దృష్టి

ఎమ్మెల్యే ఉగ్రతో కమిషనర్ శ్రీధర్

సారించి ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు. పట్టణ అభివద్ధి, పారిశుధ్య పరిరక్షణ, ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దంతులూరి ప్రకాశం, టిడిపి నాయకులు ముచ్చుమారి చెంచిరెడ్డి, మున్సిపల్ మేనేజర్ ప్రసాద్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గొలుసు దుకాణాలను అరికట్టడంలో ప్రభుత్వం విఫలం

ప్రజాశక్తి-కొనకనమిట్ల : గ్రామాల్లో మద్యం గొలుసు దుకాణాలను అరికట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైనట్లు గొట్టగట్టు ఎంపిటిసి ఉడుముల రామానాయుడురెడ్డి ధ్వజమెత్తారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మోరపోయిన మురళీకష్ణ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రామానారాయణరెడ్డి మాట్లాడుతూ ఏ గ్రామంలో చూసినా, ఏ బంకులో చూసినా మద్యం సీసాలు కనిపిస్తున్నట్లు తెలిపారు. ఉపాధి పనులకు అప్రూవల్ లేకుండా, తీర్మానాలు ఎలా ఇస్తున్నారని ఆయన ప్రశ్నించారు. చిన్నారికట్ల సొసైటీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి మాట్లాడుతూ నాంగంపల్లిలో అంగన్‌వాడీ కేంద్రం లేకపోవడంతో చిన్నారులు, సిబ్బంది అనేక ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. నూతన భవనాన్ని నిర్మించాలని కోరారు. సమావేశానికి తహశీల్దారు, ఇరిగేషన్ అధికారులు

ఎక్సైజ్ అధికారిని నిలదీస్తున్న ఎంపిటిసి రామనారాయణరెడ్డి

డుమ్మా కొట్టడం ఏమిటని వద్దిమడుగు సర్పంచి పిచ్చయ్య ఎంపిడిఒను ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు మెట్టు వెంకటరెడ్డి, ఎస్‌కే. డాంగే షరీఫ్, చిన్నారికట్ల సొసైటీ అధ్యక్షుడు వెంకటేశ్వరరెడ్డి, గొట్లగట్టు వైద్యాధికారి డాక్టర్ వడ్డే నరేంద్ర, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ జ్యోతి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, సర్పంచులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడిపై సస్పెన్షన్ వేటు

ప్రజాశక్తి-దర్శి

ఐదో తరగతి విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన ఉపాధ్యాయుడు కె.వెంకటేశ్వర్లును మంగళవారం సస్పెండ్ చేసినట్లు ఎంఇఒ కె.మాలకొండయ్య తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు అందినట్లు ఆయన తెలిపారు. ఉపాధ్యాయుడు ఇద్దరు విద్యార్థినుల పట్ల సోమవారం అసభ్యంగా ప్రవర్తించాడు. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయుడుపై గొడవకు దిగారు. అనంతరం పోలీసులు ఫిర్యాదు చేశారు. పోలీసులు ఉపాధ్యాయుడు పోలీసు స్టేషన్‌కు తరలించారు. జిల్లా విద్యాశాఖ కార్యాలయం నుంచి ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు వచ్చినట్లు ఎంఇఒ తెలిపారు.

మంటల్లో కాలిపోయిన బుల్లెట్

మంటలు చెలరేగి బుల్లెట్ దగ్ధం

ప్రజాశక్తి-శింగరాయకొండ

మంటలు చెలరేగడంతో ఓ బుల్లెట్ దగ్ధమైంది. ఈ ఘటన శింగరాయకొండ మండలం మూలగుంటపాడు గ్రామపంచాయతీ పరిధిలోని విద్యానగర్ 8వ లైన్ లో మంగళవారం చోటు చేసుకుంది. లారీ మెకానిక్ గా పనిచేస్తున్న సయ్యద్ మొబిన్ అనే వ్యక్తి తన బుల్లెట్‌ను స్టార్ట్ చేశారు. అదే సమయంలో బుల్లెట్ లోపల నుంచి మంటలు వచ్చాయి. మంటలను చుట్టుపక్కల వారు గమనించి నీరు పోసి ఆర్పేందుకు ప్రయత్నించాడు. అప్పటికే బుల్లెట్ కాలి బూడిద అయ్యింది. ఇటీవలే తాను రూ.1.85 లక్షలకు రాయల్ ఎన్‌పీల్డ్ కంపెనీ బుల్లెట్‌ను కొనుగోలు చేసినట్లు బాధితుడు తెలిపాడు.

ప్రశంసా పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే విజయ్‌కుమార్

ప్రశంసా పత్రాలు అందజేత

ప్రజాశక్తి - మద్దిపాడు

టిడిపి అభివద్ధి కోసం కార్యకర్తలు నిరంతరం పాటుపడాలని ఎమ్మెల్యే బిఎన్. విజయకుమార్ తెలిపారు. ఒంగోలులోని ఎమ్మెల్యే కార్యాలయంలో పలువురు నాయకులకు ప్రశంసా పత్రాలు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఉత్తమ సేవలు అందించిన నాయకులకు ప్రశంసా పత్రాలు అందజేస్తున్నట్లు తెలిపారు. రానున్న రోజుల్లో మరింత ఉత్సాహంతో పని చేయాలని సూచించారు. సూపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌ఛార్జులకు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ పంపించిన ప్రశంసా పత్రాలను దుంపా కష్ణమోహన్ రెడ్డి, కుంచాల శ్రీనివాస్, కంచర్ల కష్ణ, చింతల రాంబాబు, పొదిలి రాంబాబుకు అందజేసి అభినందించారు. శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు అడకా స్వాములు, పొగాకు ఉత్పత్తిదారుల సహకార సమాఖ్య చైర్మన్ మండవ జయంత్ బాబు, టిడిపి మండల అధ్యక్షుడు ఉప్పుగుండూరి నాగేశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శి మందపల్లి శ్రీనివాసరావు, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సభలను రైతులు ఉపయోగించుకోవాలి

ప్రజాశక్తి - పంగులూరు

ప్రస్తుతం జరుగుతున్న రెవెన్యూ గ్రామ సభలను రైతులు ఉపయోగించుకోవాలని, సమస్యలు పరిష్కరించుకోవాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి తలపనేని రామారావు, జిల్లా ఉపాధ్యక్షులు కందిమల్ల రామ కోటేశ్వరరావు రైతులకు విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వంలో జరిపిన భూ సర్వేను, ఆన్లైన్‌లు రద్దు చేస్తేనే భూ సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. వాటిని వెంటనే రద్దు చేయాలని రైతులు గ్రామసభల్లో డిమాండ్ చేయాలని కోరారు. ఏ గ్రామంలోనైన ఎవరి హక్కు కలిగిన భూమిలో వారే ఉన్నారని, సమస్య అంతా రీ సర్వే ఆన్లైన్ తప్పులే అన్నారు. ఎన్నికల సందర్భంగా నాయకులు వాగ్దానం చేసినట్లు రీ సర్వే, ఆన్లైన్ చేయకపోవడం వల్లనే ఈ సమస్యలు ఇంకా కొనసాగుతున్నాయని రామారావు,

రైతు నాయకులు రామారావు, రామ కోటేశ్వరరావు

రామకోటేశ్వరావు అన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన పాస్ పుస్తకాల వరకే రద్దుచేసి, సర్వేను ఆన్లైన్లో అలాగే ఉంచారని అన్నారు. ఇదే సమస్య జటిలమవటానికి కారణమైందని చెప్పారు. ఇప్పటికైనా వాటిని రద్దుచేసి రైతులు వద్ద ఉన్న పాస్ పుస్తకాలు, రెవెన్యూ అధికారుల వద్ద ఉన్న రికార్డులు ఆధారంగా ఎవరి భూముల్లో వారే ఉన్నారు కాబట్టి, గట్ల లోపల ఉన్న భూమిని సర్వే చేసి హక్కు పుస్తకాలు మంజూరు చేమాలని అన్నారు. నిషేధిత భూములైన ఈనాం భూములు, ఎస్టేట్ భూములు, చుక్కల భూములు, బంజరు భూములు ఎవరి స్వాధీనంలో ఉన్న భూమిని వారికి హక్కు కల్పించే ఉత్తర్వులు ప్రభుత్వం వెంటనే ఇచ్చి సరిచేసిన తరువాత పాస్ పుస్తకాలు మంజూరు చేయాలని అన్నారు. హడావిడిగా సంక్రాంతి నుండి పాస్ పుస్తకాలు ఇవ్వాలని ప్రభుత్వం తొందర చేస్తే, మళ్లీ అంతకన్నా పెద్ద తప్పులు జరిగే ప్రమాదం ఉందని అన్నారు. రైతులు కూడా ఇదే డిమాండును గ్రామ సభల్లో వినిపించి సమస్య పరిష్కరించుకునే దిశగా గ్రామ సభలను ఉపయోగించుకోవాలని కోరారు.

ప్రజాశక్తి క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న తహశీల్దారు సలీమా

'ప్రజాశక్తి' క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - బాపట్ల

పత్రికా రంగంలో ప్రజాశక్తి తెలుగు దినపత్రికకు ప్రత్యేక స్థానం ఉందని తహశీల్దారు షేక్ సలీమా అన్నారు. స్థానిక తహశీల్దారు కార్యాలయంలో ప్రజాశక్తి 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 'ప్రతి అక్షరం ప్రజల పక్షం' అని నినదిస్తూ ప్రజాహితమే తమ అభిమతంగా అక్షర యజ్ఞంలో నిరంతరం అలుపెరుగని పోరాటం చేస్తున్న ప్రజాశక్తి నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానంతో ప్రజలకు మెరుగైన వార్తా సమాచారాన్ని అందిస్తూ ప్రజాశక్తి పత్రికను తీర్చిదిద్దుతున్న యాజమాన్యం, సిబ్బందికి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో సర్వేయరు లక్ష్మీనారాయణ, సీనియర్ సహాయకులు రామకృష్ణ పాల్గొన్నారు.

పూజలు నిర్వహిస్తున్న భక్తులు

టిటిడి అన్నదానంకు కూరగాయలు వితరణ

ప్రజాశక్తి - పర్చూరు

తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి నిత్య అన్నదానంకు మండలంలోని నాగులపాలెం నుండి కూరగాయలు పంపించినట్లు మాజీ జెడ్పిటిసి కొల్లా సుభాష్ బాబు తెలిపారు. కూరగాయల లారీకి పూజల అనంతరం మేళతాళాలతో ఊరేగింపుగా తిరుమల పంపించారు. విజయవాడ శ్రీ వెంకటేశ్వర భక్త సమాజం సౌజన్యంతో చేపట్టినట్లు తెలిపారు. రూ.1.50 లక్షల ఖరీదైన 10 టన్నుల కూరగాయలని తెలిపారు. తిరుమల వెంగమాంబ అన్నదాన సత్రానికి పంపించినట్లు తెలిపారు. మాజీ జెడ్పిటిసి కొల్లా గంగాభవాని 2వ వర్ధంతి సందర్భంగా ఆమె జ్ఞాపకార్థం ఆమె భర్త, మాజీ జెడ్పిటిసి సుభాష్ బాబు ఆర్థిక చేయూత అందించారు. ఇప్పటి వరకు 232 లారీల కూరగాయలు నిత్య అన్నదానానికి పంపించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో కొల్లా అశ్విని రామ్ కుమార్, శ్రావణి దంపతులు, చలసాని శ్రీనివాసరావు, కొల్లి సాంబిరెడ్డి, ఎస్ శ్రీకృష్ణ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న గాదె మధుసూదనరెడ్డి

వైసిపి గ్రామ కమిటీల నియామకం

ప్రజాశక్తి - ఇంకొల్లు

వైసిపి ఇన్‌ఛార్జి గాదె మధుసూదనరెడ్డి ఆదేశాల మేరకు గ్రామ కమిటీ నియామకాలకు మండల ఇంచార్జులను నియమించారు. గ్రామ స్థాయి నుండి పార్టీని బలోపేతం చేయాలని కోరారు. రానున్న స్థానిక ఎన్నిలకు సిద్ధం కావాలని కోరారు. చిన్నగంజంకు బండారు ప్రభాకరరావు, మార్టూరుకు మువ్వల రాంబాబు, యద్దనపూడికి ఉప్పాలపాటి అనీల్ చౌదరి, పర్చూరు మండలానికి షేక్ అహ్మద్, కారంచేడు మండలం పులఖండం రామకృష్ణరెడ్డి, ఇంకొల్లు మండలంకు కొల్లా వెంకట సుబ్బారావు చౌదరి టరావూరుఊ లను నియమించారు.

క్రీడాకారులకు ప్రశంసాపత్రాలు అందజేత

ప్రజాశక్తి - వేమూరు

తెలుగుదేశం కార్యాలయంలో మంగళవారం సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహిం చారు. టెలిగ్రాం బాట్ ద్వారా విశేషంగా పనిచేసిన 41 పార్టీ కార్యకర్తలకు శాసన సభ్యులు ఆనందబాబు చేతుల మీదగా ప్రశంసా పత్రాలు అందజేశారు. కప్పులు మం డల కమిటీ నాయకుల సమక్షంలో నక్కా ఆనంద బాబు పార్టీ కేంద్ర కార్యాలయం నుండి విడుదలైన వీటిని అందజేశారు. 41 మంది క్లస్టర్ ఇంచార్జీలు, యూనిట్ ఇంచార్జీలు, బూత్ ఇంచార్జిలకు ప్రశంసా పత్రాలు అందజేశారు. పార్టీ కోసం కితభావం తో పనిచేసే కార్యకర్తలకు మరింత ప్రోత్సాహం లభించిందని

ప్రశంస పత్రాలు పొందిన వారితో ఎమ్మెల్యే ఆనందబాబు

అన్నారు. భవిష్యత్తులో సమన్వయంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వేమురు ఎఎంసి చైర్మన్ గొట్టిపాటి పూర్ణకుమారి పాల్గొన్నారు.

సాహితీ కౌముది సత్కార సభ

ప్రజాశక్తి - అద్దంకి

పట్టణంలోని పుట్టంరాజు కళాక్షేత్రంలో 'సాహితీ కౌముది' ఆధ్వర్యంలో సాహిత్య, సంగీత, సాంస్కృతిక కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. సమావేశానికి మలాది శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ప్రత్యేక ఆకర్షణగా కవితా గాండీవి, నాట్యశ్రీనాథ, అభినవ ఘంటసాలగా ప్రసిద్ధులైన శ్రీ అక్కిరాజు సుందరరామ కృష్ణ 'హరిశ్చంద్ర' నాటకంలోని పద్యాలను హృద్యంగా ఆలపించి ప్రేక్షకులను అలరించారని అన్నారు.. అనంతరం పద్యకవితా రంగంలో విశేష సేవలం దించిన పద్యకవి డివిఎం సత్యనారాయణ 28వ గోదావరీమాత పురస్కారం అందుకున్న సందర్భంగా సాహితీకౌముది సంస్థ పక్షాన పుట్టంరాజు శ్రీరామ చంద్రమూర్తి, శైలజ, సాహితీ కౌముది సభ్యులు ఘనం సత్కరించారు. పద్య సాహిత్యానికి ఆయన చేసిన సేవలు అనితరసాధ్యమని కొనియాడారు. కార్యక్రమం లో కెవి పోలిరెడ్డి,

మాట్లాడుతున్న మాలాది శ్రీనివాసరావు

కె పాపారావు, చప్పిడి వీరయ్య, నిమ్మరాజు నాగేశ్వర రావు, కూరపాటి రామకోటేశ్వర రావు, మోటుపల్లి రామ దాసు, ఆర్టిస్టు బాలు, పిఎల్వి నరసింహారావు, కె. రామమోహనరావు, కందికంటి సత్యం మాష్టారు, వఠ్యం సీతారామశాస్త్రి, మిద్దెబోయిన ఆంజనేయరాజు, తన్నీరు నాగేశ్వరరావు, ఎ శ్రీనివాసరావు, గోవాడ శ్రీకాంత్, వినుకొండ సుధాకర్, కోటయ్య పాల్గొన్నారు.

వేమూరు సామాజిక ఆరోగ్య కేంద్రం

2 నుండి ఓపీ విభాగం ప్రారంభం

ప్రజాశక్తి - వేమూరు

నియోజకవర్గ కేంద్రం వేమూరులో సామాజిక ఆరోగ్య కేంద్రం పరిధిలో నిర్మించిన ఓపి విభాగం భవనం జనవరి 2న శాసన సభ్యులు నక్క ఆనందబాబు, కలెక్టర్ వి వినోద్ కుమార్, గుంటూరు, బాపట్ల జిల్లాల వైద్య ఆరోగ్య శాఖ అధికారుల ఆధ్వర్యంలో ప్రారంభిస్తున్నట్లు డాక్టర్ సయ్యద్ జరినా పర్వీన్ తెలిపారు. కొత్త ఇన్ పేషెట్ బ్లాక్ ప్రారంభంతో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు మరింత సులభంగా కానున్నాయని తెలిపారు.

మాట్లాడుతున్న తహశీల్దారు శ్రీనివాసరావు

రీసర్వేను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - నిజాంపట్నం

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రీ సర్వే రైతులు వినియోగించుకోవాలని తహశీల్దారు శ్రీనివాసరావు సూచించారు. మండలంలోని కూచినపూడిలో మంగళవారం జరిగిన గ్రామ సభలో ఆయన మాట్లాడారు. జనవరి 2 నుండి కూచినపూడి, గరువుపాలెం, బుర్రవారిపాలెం గ్రామాల్లో రీ సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రైతులు తమ పొలాల వద్దకు వచ్చిన అధికారులకు సహరించి సర్వే చేయించుకోవాలని కోరారు. కార్యక్రమంలో విఆర్ఒ వేణుగోపాల్, టిడిపి నాయకులు ఎల్లయ్య పాల్గొన్నారు.

విద్యార్థినిని అభినందిస్తున్న కళాశాల యాజమాన్యం

సెయింట్ ఆన్స్ విద్యార్థికి స్కాలర్‌షిప్

ప్రజాశక్తి - వేటపాలెం

స్థానిక సెయింట్ ఆన్స్ ఇంజినీరింగ్ కాలేజీ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థిని జాతీయ స్థాయిలో రిలయన్స్ ఫౌండేషన్ స్కాలర్‌షిప్ సాధించినట్లు కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ ఎస్ లక్ష్మణరావు తెలిపారు. ఇటీవల రిలయలన్స్ ఫౌండేషన్ నిర్వహించిన జాతీయస్థాయి పరీక్షలో నెగ్గి నాలుగేళ్ల స్కాలర్‌షిప్ కైవసం చేసుకున్నట్లు ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్‌విడి అనిల్ కుమార్ తెలిపారు. ఇసిఇ మొదటి సంవత్సం విద్యార్థిని యు పావని ప్రియ ఎంపికైనట్లు తెలిపారు. స్కాలర్‌షిప్ క్రింద ఏడాదికి రూ.50 వేలు వస్తుందని, నాలుగేళ్లలో రూ.2లక్షలు రిలయన్స్ ఫౌండేషన్ నుండి స్కాలర్‌షిప్ అందజేస్తారని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలలో జరిగిన అభినందన సభలో ఫస్ట్ ఇయర్ ఇన్‌చార్జ ఎస్ అమరనాధ్ బాబు, ఇసిఇ విభాగాధిపతి డాక్టర్ డి రాజేంద్ర ప్రసాద్, డాక్టర్ రత్నరరాజు, పి అనిల్ కుమార్ అభినందనలు తెలిపారు.

మాట్లాడుతున్న ఎంపీపీ హరిబాబు

నిరుపేదలకు విద్య, వైద్యం అందాలి

ప్రజాశక్తి - బాపట్ల

గ్రామీణ ప్రాంత పేదలకు విద్య, వైద్యం అందేలా కృషి చేయాలని ఎంపిపి చిన్నిపోతుల హరిబాబు అన్నారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో జరిగిన మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈపాటికీ దళిత, గిరిజన ప్రాంతాల్లో పేదలకు మౌలిక సదుపాయాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వారి అవసరాలు తీర్చడం తోపాటు అనారోగ్యంతో బాధపడుతున్న వారికి నాణ్యమైన వైద్యం అందించాలని అధికారులకు సూచించారు. సమావేశానికి అపిడిఒ బి బాబురావు అధ్యక్షతవహించారు. సమావేశంలో యంపిటిసి సభ్యులు, సర్పంచ్ లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణం తనిఖీ

ప్రజాశక్తి - చుండూరు

మండలంంలోని వేటపాలెంలో ఎరువుల షాపును రాష్ట్ర కమిషనర్ మంజీర్ జిలాని మంగళవారం సందర్శించారు. ఎరువులు అధిక రేటుకు విక్రయిస్తున్నారని గ్రామానికి చెందిన రైతులు ఫిర్యాదు చేయడంతో ఎఒ ఆదామ్ బాబును ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు. ఎఒను సస్పెండ్ చేశారు.

సిఐటియు నేతృత్వంలో

జిల్లాలో సమరశీల పోరాటాలు

జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్.మజుందార్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

బాపట్ల జిల్లా నూతనంగా ఏర్పడిన అనంతరం జిల్లాలో ఉద్యోగ కార్మిక సమస్యలపై సిఐటియు ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహించినట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ మజుందార్ తెలిపారు. సిఐటియు అఖిల భారత మహాసభలు డిసెంబర్ 31వ తేదీ నుండి 2026 జనవరి 4వ తేదీ వరకు విశాఖపట్నంలో జరగనున్న నేపథ్యంలో ఆయన 'ప్రజాశక్తి'తో మాట్లాడారు. జిల్లాలో స్కీము వర్కర్ల సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహించామని, ముఖ్యంగా అంగన్వాడి 42 రోజుల పాటు సమ్మె చారిత్రాత్మకమైందని అన్నారు. జిల్లాలో ఆశా, వివోఎ, మున్సిపల్ ఉద్యోగులు, కార్మికులు, అసంఘటిత రంగంలో ముఠా కార్మికులు తదితర అనేకమైన పోరాటాలు నిర్వహించామని తెలిపారు. జిల్లాలో ఉన్న బొల్లాపల్లి టోల్ ప్లాజాలో కార్మికుల సమస్యలపై పోరాటాలు జరిగాయని, పంచాయతీ కార్మికుల వేతనాల పెంపు వేతనాల చెల్లింపులపై చీరాల, భట్టిప్రోలు, ఇంకొల్లు తగిత ప్రాంతాల్లో సమ్మెలు చేసి కార్మికుల వేతనాల పెంపు, మొండిబకాయిల్ని తీసుకోవడం జరిగిందని అన్నారు. మున్సిపల్ కార్మికుల రాష్ట్ర సమ్మె జిల్లాలో విజయవంతంగా జరిగిందని, ఈ సందర్భంగా మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులకు రూ 3,500 వేతనం పెరిగిందని అది సిఐటియు పోరాట ఫలితంగానే సాధించుకున్నారని అన్నారు. అంగన్వాడీలు సెల్‌ఫోన్ ఇవ్వాలని స్థానిక సమస్యలు పరిష్కరించాలని ఆయాలకు ప్రమోషన్ ఇవ్వాలని జిల్లాలో పోరాటాలు జరిగాయన్నారు. సివిల్ సప్లై హమాలీలు వేతనాలు సకాలంలో చెల్లించాలని ముఠా కార్మికులు విధులు బహిష్కరించి జిల్లా డిఎం కార్యాలయం ధర్నా చేయగా తక్షణం సమస్య పరిష్కారమైందని గుర్తు చేశారు. ఆటో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం జిల్లాలో ఆటో కార్మికుల జిల్లా మహాసభలు నిర్వహించి పోలీసులు వేధింపులు, ఆర్టీవో అధికారుల ఫైన్‌లకు నిరసనగా కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. 31వ తేదీ నుండి జరుగుతున్న ఈ మహాసభకు జిల్లాలో విస్తతమైన ప్రచారం నిర్వహించామని 27, 28 తేదీల్లో జిల్లాలో 25 మండలాల్లో జీప్ జాత జరిగిందని తెలిపారు. 29వ తేదీ జిల్లావ్యాప్తంగా అన్ని ముఖ్య పట్టణాల్లో మోటార్ సైకిల్ ర్యాలీలు, 30వ తేదీన సిఐటియు సభ్యుల ఇళ్ళపై జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు జరిగాయన్నారు. 4వ తేదీన విశాఖపట్నంలో జరగబోతున్న ర్యాలీ, బహిరంగ సభకు జిల్లా నుండి వందలాదిమంది కార్మికుల హాజరు కాబోతున్నట్లు తెలిపారు. ఈ మహాసభలు జయప్రదం చేయాలని జిల్లాలోని ప్రజానీకానికి, కార్మిక వర్గానికి మేధావులకి పిలుపునిచ్చారు.

నూతన సంవత్సర వేడుకలను

ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

ఎస్పీ బి.ఉమామహేశ్వర్

ఎస్పీ బి.ఉమామహేశ్వర్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లా వ్యాప్తంగా ముఖ్యమైన ప్రదేశాలు, కూడళ్ల వద్ద పికెట్స్ ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహిం చడం జరుగుతుందని, మద్యం సేవించి వాహనాలు నడిపినా, బహి రంగ ప్రదేశాలలో మద్యం సేవిం చినా, రణగొణ ధ్వనులతో వాహనాలను నడి పినా ఉపేక్షించబోమని ఎస్పీ బి.ఉమామహే శ్వర్ హెచ్చరించారు. నూతన సంవత్సర వేడు కలను జిల్లా ప్రజలు ప్రశాంతమైన వాతావర ణంలో జరుపుకోవాలని తెలియజేస్తూ మంగళ వారం జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్పీ మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా శాంతియుత వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవాలన్నారు. ఇతరుల మనోభావాలు దెబ్బతిన కుండా, ఆకతాయి పనులకు పాల్పడ కుండా, ఎదుటివారిని ఇబ్బంది పెట్టకుండా వ్యవహరించాలన్నారు. రణగొణ ధ్వనులను సష్టిస్తూ వాహనాలను నడిపినా, మద్యం సేవించి వాహనాలను నడిపినా సదరు వాహనాలను సీజ్ చేసి వాహన చోదకులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. న్యూ ఇయర్ సందర్భంగా రాత్రి ఒంటి గంట తర్వాత ప్రజలు రోడ్లపై తిరగరాదని తెలిపారు.

నేడు అద్దంకి ఆర్డీవో కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి-అద్దంకి

అద్దంకి నూతన రెవెన్యూ డివిజన్ కార్యాలయం బుధవారం ఉదయం 11 గంటలకు ఘనంగా ప్రారంభం కానుంది. అద్దంకిలోని ఆర్అండ్‌బి అతిథి గృహాన్ని ప్రస్తుతానికి డివిజన్ కార్యాలయంగా కేటాయించారు. బుధవారం నుండి పరిపాలనా పనులన్నీ ఇక్కడి నుండే ప్రారంభమవుతాయి. ప్రస్తుత ఒంగోలు ఆర్డీఓ లక్ష్మీప్రసన్న అద్దంకికి ఇన్‌ఛార్జిగా పర్యవేక్షిస్తారు. ఈ రెవెన్యూ డివిజన్ కార్యాలయం అందుబాటులోకి రావడం వల్ల అద్దంకి డివిజన్ పరిధిలోకి వచ్చే మండలాల ప్రజలు రెవెన్యూ పనుల నిమిత్తం ఒంగోలు వెళ్లాల్సిన అవసరం లేకుండా, స్థానికంగానే సేవలు పొందవచ్చు.

ప్రజాశక్తి మెడికల్ క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఉపాస్ వైద్యులు

ప్రజాశక్తి మెడికల్ క్యాలెండర్‌ను ఉపాస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ డైరెక్టర్లు, ప్రముఖ వైద్యులు మంగళ వారం నాడు ఆవిష్కరించారు. కార్యక్రమంలో డాక్టర్ ఉమాపతి చౌదరి, డాక్టర్ ప్రకాష్ చావల, డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ శ్రీనివాస్ పోకూరి, డాక్టర్ సాత్విక్, డాక్టర్ రాధ, డాక్టర్ శ్రీనివాస్ గోనుగుంట్ల, డాక్టర్ జయవర్ధన్, డాక్టర్ పవన్ కుమార్, డాక్టర్ భరత్, హాస్పిటల్ జీఎం ఆనంద్, మేనేజర్ ఖాసీం సైదా పాల్గొన్నారు.

ఫిర్యాదులు తారుమారు చేసిన

కానిస్టేబుల్‌పై చర్యలు

ప్రజాశక్తి -ఒంగోలు సిటీ

ఒంగోలు రిమ్స్ ఆసుపత్రిలో దళిత మహిళపై జరిగిన దాడి ఘటనలో ఫిర్యాదులను తారుమారు చేస్తున్న రిమ్స్ ఔట్ పోస్టు కానిస్టేబుల్ ఏడుకొండలుపై తక్షణమే చర్యలు తీసుకుంటామని ఎస్పీ హర్షవర్ధన్ రాజు హామీ ఇచ్చారు. మంగళవారం నాడు ఇటీవల రిమ్స్‌లో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్న దళిత మహిళ అలేఖ్యను భాషా కులపేరుతో దూషించి కత్తితో దాడి చేసిన ఘటనపై రిమ్స్ అవుట్ పోస్టు కానిస్టేబుల్ వ్యవహరించిన తీరుపై మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కొమ్మ సుజన్ మాదిగ ఎస్‌పికి వినతిపత్రం అందించారు. ఎస్పీ స్పందించి, కానిస్టేబుల్ ఏడుకొండలును వి.ఆర్‌కు పిలిపించాలని ఆదేశించారు. కార్యక్రమంలో డాక్టర్ చప్పిడి వెంగళరావు, గద్దె త్యాగరాజు, కొలకలూరి విజయ్ కుమార్, తేళ్ల జయరాజ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మానవతా సేవలు విస్తరించాలి..

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

పేదలకు దు:ఖ సమయంలో భరోసాగా నిలవడమే మానవతా సేవా సంస్థ లక్ష్యమని సంస్థ చైర్మన్ మారెళ్ళ సుబ్బారావు అన్నారు. మంగళవారం నాడు ఒంగోలు అంజయ్య రోడ్డులోని బీసీ భవన్‌లో మానవతా సేవా సంస్థ ఒంగోలు శాఖ విస్తత సమావేశం నిర్వహించగా ఆయన అధ్యక్షత వహించి మాట్లాడారు. మానవతా సేవా కార్యక్రమాలను విస్తరించి సభ్యత్వాన్ని పెంచాలని, పేదల మరణ సందర్భాలలో ఉచిత మార్చురీ బాక్సులు, అంతిమ వాహనం ఏర్పాటు చేయడంతో పాటు మట్టి ఖర్చులకు ఆర్థిక సహాయం అందించాలని తెలిపారు. సమావేశంలో శరభలింగాచారి, రామిరెడ్డి, సుజాతరావు, శ్రీదేవి, వెంకటేశ్వర్లు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి

- రోడ్డు ప్రమాదాలు అరికట్టేందుకు చర్యలు
- ఎస్‌పి హర్షవర్ధన్‌రాజు వెల్లడి

మాట్లాడుతున్న ఎస్‌పి హర్షవర్ధన్‌రాజు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలో నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించినట్లు ఎస్‌పి వి.హర్షవర్ధన్ రాజు తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా సమర్థవంతమైన పోలీసింగ్ అమలు చేస్తూ జిల్లా పోలీస్ శాఖ ప్రణాళికాబద్ధంగా విశేష కృషి చేస్తోందన్నారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో పాత్రికేయుల సమావేశంలో ప్రకాశం జిల్లా పోలీసు శాఖకు సంబంధించిన వార్షిక నేర నివేదిక-2025ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ 2025 పలు సంచలనాత్మక కేసులు చేధించామని, కీలక కేసుల్లో నిందితులకు జీవిత/మరణించే వరకు శిక్షలు పడేలా చేసిన ప్రకాశం పోలీసులు కృషి చేశారన్నారు. అన్ని రకాల నేరాలకు సంబంధించి 2024లో 8371 కేసులు నమోదు కాగా.. ఈ ఏడాది ఆ సంఖ్య 7818 కు పరిమితమైందన్నారు. 6.61 శాతం నేరాలు తగ్గాయన్నారు. 2026 లో కూడా ఎదురయ్యే సవాళ్లను సమర్థవంతంగా అధిగమించి జిల్లా ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా ప్రణాళికలు సిద్ధం చేసినట్లు జిల్లా ఎస్‌పి తెలియజేజవారు. జిల్లాలో నేరాల నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణలో పోలీస్ అధికారులు, సిబ్బంది సమిష్టిగా కృషి చేసిన ఫలితంగానే ఈ సంవత్సరంలో నేరాల రేటు గణనీయంగా తగ్గిందన్నారు. ప్రజల సహకారం, ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన వినియోగం, సమర్ధవంతమైన పోలీసింగ్ విధానాలతో రాబోయే రోజుల్లో మరింత మెరుగైన సేవలు అందిస్తామన్నారు. సమావేశంలో డిఎస్‌పి ఆర్.శ్రీనివాసరావు, ఎస్బి ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు, డిసిఆర్‌బి ఇన్‌స్పెక్టర్ దేవప్రభాకర్, ఐటి కోర్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు, తాలూకా సిఐ విజయకృష్ణ, పిసిఆర్ సిఐ దుర్గ ప్రసాద్, ఒంగోలు రూరల్ సిఐ శ్రీకాంత్ బాబు, ఆర్ఐ సీతారామిరెడ్డి పాల్గొన్నారు.

1న ఎంపీ మాగుంట పర్యటన

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి జనవరి 1న పలు కార్యక్రమాలలో పాల్గొననున్నారు. ఉదయం 8 గంటలకు ఒంగోలు ఎంపి కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. ఉదయం 9 గంటలకు ఒంగోలులో రామ్‌నగర్ 2వ లైన్ మాగుంట కార్యాలయంలో అభిమానులు నిర్వహించే 2026 నూతన సంవత్సర వేడుకలలో ఎంపి మాగుంట పాల్గొంటారు. మధ్యాహ్నం 2.30 గంటలకు ఎంపి కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు.

డిజైన్స్ స్లేట్ కార్మికుల

పోరాటానికి సిఐటియు అండ

పలకల పరిశ్రమ కార్మికుల ఉద్యమ స్ఫూర్తి

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

ప్రపంచవ్యాప్తంగా అక్షరం ఆరంభానికి పలక తొలి ఆలంబన. అక్షరాలకు రూపమిచ్చే ఆ పలకల ద్వారా అనేకమంది జీవితాల్లో మార్పు వచ్చింది. భౌతిక పరిస్థితుల్లో మార్పు తెచ్చింది. రాత పలకల స్థానే ఇంటి నిర్మాణం కోసం డిజైన్స్ స్లేట్ పరిశ్రమలు వచ్చాయి. కానీ కార్మికుల జీవితాల్లో మాత్రం దశాబ్దాలుగా ఎలాంటి మార్పు రాలేదు. యజమానులు లాభాలను గడిస్తుంటే.. కార్మికులు అర్ధాకలితో, చాలీచాలని వేతనాలతో దుర్భర జీవితం సాగిస్తున్నారు.

మూడు దశాబ్దాల క్రితం వరకు మార్కాపురం డిజైన్స్ స్లేట్ పరిశ్రమలో కార్మికుల పరిస్థితి మరింత దయనీయంగా ఉండేది. వేతనాలు యజమానుల దయదాక్షిణ్యాలపై ఆధారపడి ఉండేవి. వేతనాలు పెంచాలని అడిగే ధైర్యం కార్మికులకు లేకుండా శ్రమ దోపిడీ సాగింది. వేతనం పెంచాలని అడిగితే దాడులు, పనినుంచి తొలగింపులే ఎదురయ్యేవి.

రాస్తారోకో చేస్తున్న పలకల పరిశ్రమల కార్మికులు (ఫైల్)

సిఐటియు ప్రవేశంతో..యూనియన్ ఏర్పాటు..

ఇలాంటి పరిస్థితుల్లో సిఐటియు రంగప్రవేశం చేసింది. కార్మికుల స్థితిగతులపై అధ్యయనం చేసి, పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులందరినీ సంఘటితం చేసి యూనియన్ ఏర్పాటు చేసింది. ప్రారంభంలో యాజమాన్యం యూనియన్‌ను అంగీకరించకపోయినా, సిఐటియు నాయకత్వంలో కార్మికులు ఐక్యంగా నిలబడి కనీస వేతన చట్టం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సమ్మె బాట పట్టారు. పరిశ్రమలు స్తంభించడంతో యాజమాన్యం చర్చలకు రావాల్సిన పరిస్థితి ఏర్పడింది .

ఉద్యమాల ఫలితంగా దిగొచ్చిన యాజమాన్యం....

ఈ పోరాటాల ఫలితంగా ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి వేతనాలు పెంచే ఒప్పందం డిజైన్స్ స్లేట్ పరిశ్రమలో అమల్లోకి వచ్చింది. ధరల పెరుగుదలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని కార్మికులు నిరంతరం పోరాటాలు సాగిస్తున్నారు.

2024లో వేతనాలు పెంచాలని యజమానులకు నోటీసులు ఇచ్చినా స్పందన లేకపోవడంతో కార్మికులు మరో సారి పోరాట బాట పట్టారు. నాలుగు దఫాల చర్చల్లోనూ ఫలితం లేకపోవడంతో పారిశ్రామికవాడ ఎస్టేట్ హైవే రోడ్డుపై రాస్తారోకో చేశారు. అయినా స్పందన లేకపోవడంతో 11 రోజుల పాటు మొత్తం కార్మిక వర్గం సమ్మెబాట పట్టారు. సిఐటియు ఒత్తిడితో సబ్ కలెక్టర్, కార్మిక అధికారులు జోక్యం చేసుకోవడంతో యాజమాన్యం దిగిరాక తప్పలేదు.

వేతనాల పెంపు సాధన..

చివరకు జరిగిన చర్చల్లో వేతనాల పెంపుకు యాజమాన్యం అంగీకరించింది. ఆపరేటర్ వేతనం రూ.267 నుంచి రూ.297కు, స్ప్లిట్టర్ వేతనం రూ.253 నుంచి రూ.320కు పెంచారు. దీంతో ప్రత్యక్షంగా 800 మంది, పరోక్షంగా 500 మంది కార్మికులకు లాభం చేకూరింది.

యూనియన్ ఏర్పాటుకు ముందు లేని బోనస్, అదనపు డ్యూటీకి భోజనం వంటి సౌకర్యాలు కూడా సిఐటియు అండతో కార్మికులు సాధించుకున్నారు. అంతేకాదు, సంఘటిత పోరాటంతో ఇంటి స్థలాలు సాధించి, సిఐటియు ఎర్రజెండా అండతో పుచ్చలపల్లి సుందరయ్య కాలనీని నిర్మించుకున్నారు.

సిఐటియు జాతీయ మహాసభల నేపథ్యంలో డిజైన్స్ స్లేట్ కార్మికుల ఈ పోరాటం ఒక స్పష్టమైన సందేశం ఇస్తోంది. సంఘటిత శక్తి లేకుండా హక్కులు రావు. పోరాటం లేకుండా జీవన మార్పు సాధ్యం కాదు.

రైతులు ఈ-పంట నమోదు చేసుకోవాలి



మాట్లాడుతున్న అద్దంకి ఎఒ కె వెంకటకృష్ణ

ప్రజాశక్తి - అద్దంకి

ఈ పంట నమోదు చేసుకోవాలని ఎఒ కొర్రపాటి వెంకట కృష్ణ సూచించారు. మైలవరం, ఉప్పలపాడు గ్రామాల్లో మంగళవారం నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆయన రైతులతో మాట్లాడారు. రైతు సాగు చేసిన పంట నమోదు చేసుకోవాలని తెలిపారు. రబీ సాగు చేసిన మొక్కజొన్న మార్క్ ఫెడ్ ద్వారా అమ్ముకోవాలంటే ఈ పంట నమోదు తప్పనిసరని తెలిపారు. మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాల్లో యూరియా అందుబాటులో ఉంచుతున్నామని తెలిపారు. రైతులు తమ గ్రామాల్లోనే యూరియా కొనుగోలు చేసుకోవాలని సూచించారు. మొక్కజొన్నలో కత్తెర పురుగు నివారణకు ఇమామెక్టిన్ బెంజో ఏ ట్ మందును లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలని సూచించారు. కార్యక్రమంలో విఎఎ పవన్ సాయి, ఆత్మ బ్లాక్ టెక్నాలజీ మేనేజర్ శేషారావు పాల్గొన్నారు.

ముండ్లమూరు : ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో సాగు చేస్తే భూమి ఆరోగ్యంగా ఉంటుందని, మనము ఆరోగ్యంగా ఉంటామని వ్యవసాయ శాఖ ఎడిఎ కె బాలాజీ నాయక్ అన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో జరిగిన ఎన్ఎంఎన్ఎఫ్ మండల స్థాయి మీటింగుకు హాజరైన ఎడిఎ బాలాజీ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకృతి వ్యవసాయాన్ని ప్రతిష్టాత్మంగా తీసుకుందని అన్నారు. సిబ్బంది గ్రామాలలో రైతులకు అవగాహన కల్పించి ప్రకృతి వ్యవసాయాన్ని మరింత ముందుకు తీసుకువెళ్లాలని అన్నారు. కార్యక్రమంలో సీసీలు రత్నకుమారి, సిసింద్ర, విఎఎలు, విఒఎలు, ఓబీలు, ప్రకృతి వ్యవసాయ శాఖ ఎఫ్ ఎంటిలు, ఐసిఆర్‌పి సిబ్బంది పాల్గొన్నారు.

ఇంకొల్లు : ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని ఎఒ ఎన్ మేరెమ్మ అన్నారు. మండలంలోని పావులూరు, నక్కల వారి పాలెం గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించచరు. ఈ కార్యక్రమంలో ఆమె రైతులను ఉద్దేశించి మాట్లాడారు. కార్యక్రమంలో పావులూరు, నక్కలపాలెం విఎఎలు ధీరస్, కిషోర్, పావులూరు, నక్కల చెరుకుపల్లి : అపరాల సాగు చేసిన రైతులు కలుపు నివారణ చర్యలు చేపట్టాలని ఎఒ ఎండి ఫారూఖ్ హుస్సేన్ అన్నారు. మండలంలోని రాంబట్లపాలెం, కుంచాలవారిపాలెంలో రబీ పంట సాగు చేస్తున్న రైతులకు సూచనలు చేశారు. పాలెం గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.

నిజాంపట్నం : వ్యవసాయ రంగంలో వచ్చే నూతన శాస్త్రీయ సాంకేతికతను రైతులు అందిపుచ్చుకోవాలని ఎఒ చుక్క విజయ రాజు తెలిపారు. గుంటూరు ఆత్మ సౌజన్యంతో మండలం నుంచి రైతులను గుంటూరు లామ్ ఫాంకు విజ్ఞాన యాత్రను సందర్శించారు. ప్రకృతి వ్యవసాయంలో అవసరమయ్యే కషాయాలు ద్రవ్యామృతం, వేప కషాయం, అగ్నిస్త్రం, బ్రహ్మాస్త్రం మొదలైనవి రైతులకు వివరించారు. యూరియా బదులు అజుల్లా వాడకం ఎంతో మేలైనదని మండల కోఆర్డినేటర్ శివకుమారి అన్నారు. పశు సంరక్షణ, ఆకుకూరలు, కూరగాయలు, పండ్లను ఆశించే కీటకాల నివారణ ఉపయోగాలు గురించి సైన్సిస్ట్ శిరీష తెలిపారు. ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్ లోరసాయన అవశేషాలు విశ్లేషణ గురించి వివరించారు. కార్య క్రమంలో ఎఇఒ స్వప్న, గోపి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఇంకొల్లు ఎఒ మేరమ్మ

మాట్లాడుతున్న నిజాపంట్నం ఎఒ విజయరాజు

రీ సర్వేకు రైతులు సహకరించాలి

ప్రజాశక్తి - బాపట్ల

రాష్ట్ర ప్రభుత్వం కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలో రి సర్వే మొదటి విడత జిల్లెళ్ళమూడిలో పూర్తయిందని తహశీల్దారు షేక్ సలీమా తెలిపారు. ర సర్వేకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. రెండో విడత రీ సర్వే పాలపర్తిపాడు, భర్తిపూడి గ్రామాల్లో పూర్తయినట్లు తెలిపారు. 3వ విడత కంకటపాలెం, గోపాపురంలో జరుగుతోంది. సర్వే కమిషనర్ ఆదేశాల మేరకు 4వ విడత రీ సర్వే ప్రారంభించాలని అధికారులకు సూచించామని అన్నారు. ఎంపిక చేసిన ఏడు గ్రామాల జాబితా ప్రకారం చెరువు, ఈతేరు, అప్పికట్ల, గుడిపూడి, మూలపాలెం, నేరేడుపల్లి, వెలిచర్ల గ్రామాల్లో రీ సర్వే చేపడతామని అన్నారు. రీ సెర్వేపట్ల రైతుల్లో అవగాహన కల్పించేందుకు గ్రామ సభలు, రైతులతో ర్యాలీ నిర్వహిస్తున్నామని అన్నారు. ర్యాలీలు, గ్రామసభలు నిర్వహించి రీ సర్వే అధికారులకు సహకరించాలని అన్నారు. గ్రామాలకు వచ్చిన అధికారులకు దస్తావేజులు, పాస్ పుస్తకాలు అందించి సహకరించి ఆన్లైన్లో పొందుపరిచే విధంగా చూసుకోవాలని అన్నారు. వచ్చే డిసెంబర్ నాటికి రీ సర్వే పూర్తి చేసి నివేదిక తయారు చేయనున్నట్లు తెలిపారు.

తహశీల్దార్ సలీమా

ఎక్సైజ్ స్టేషన్ తనిఖీ

ప్రజాశక్తి - నగరం

ప్రొహిబిషన్, ఎక్సైజ్ జిల్లా ఆఫీసర్ డాక్టర్ సిహెచ్ నరేష్ కుమార్, అసిస్టెంట్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ సూపరిడెంట్ బి వెంకటేశ్వర్లు స్థానిక ఎక్సైజ్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేశారు. స్టేషన్ రికార్డులు పరిశీలించారు. పెండింగ్ ఇన్వెస్టిగేషన్, పెండింగ్ ట్రయిల్ కేసుల గూర్చి విచారించారు. పెండింగులో ఉన్న కేసులకు చార్జ్ షీట్ దాకాలు చేయాలని ఆదేశించారు. వచ్చే పండగ సీజన్‌లో స్టేషన్ పరిధిలో ఎటువంటి నేరాలు జరగకుండా చూసుకోవాలని అన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా షాపులు క్లోజ్ చేసే సమయాన్ని రాత్రి 10గంటల నుండి 12 గంటల వరకు పెంచారని తెలిపారు. హాట్‌స్పాట్, ఎక్సైజ్ ఐ యాప్ విధిగా వెయ్యాలని, ఎమ్మార్పీ ఉల్లంఘనలు జరగకుండా చూసుకోవాలని, డెకొయ్ ఆపరేషన్స్ నిర్వహించాలని, ప్రతి బాటిల్ ఎపి ఎక్సైజ్ సురక్ష యాప్ ద్వారా స్కాన్ చేసిన తర్వాత మాత్రమే అమ్మేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎస్‌హెచ్ఒ ఎం శ్రీరాం ప్రసాద్, సిబ్బంది ఉన్నారు.

రోటరీ ఆధ్వర్యంలో నేత్ర దానం

ప్రజాశక్తి - అద్దంకి

రోటరీ క్లబ్ పూర్వ సహాయ గవర్నర్‌గా పని చేసిన నర్రా శ్రీలక్ష్మి (68) స్థానిక మధురానగర్‌లోని తమ స్వగృహంలో అనారోగ్యంతో మృతి చెందారు. ఆమె భర్త జాగర్లమూడి హనుమయ్య అంగీకారంతో రోటరీ పూర్వ అధ్యక్షులు సంది రెడ్డి శ్రీనివాసరావు శంకర నేత్రాలయానికి సమాచార మివ్వగా శంకర నేత్ర వైద్యశాల డాక్టర్ రితీమా బృందం వచ్చి మృతు రాలి కార్నియా సేకరించారు. కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు బాచిన శివ ధర పూర్ణ చంద్రరావు, చప్పిడి వీరయ్య, అంజాద్ భాషా, జె హనుమయ్య పాల్గొన్నారు.

చట్టాలపై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి - చుండూరు

మండలంలోని అంబేద్కర్ నగర్ సాంఘిక సంక్షేమ బాలుర హాస్టల్లో సిఐ ఎం ఆనందరావు విద్యార్థులకు చట్టం, రాజ్యాంగం గురించి అవగాహన కల్పించారు. గంజాయి వంటి మందు మత్తు పదార్థాలతో యువత భవిష్యత్తు పాడు చేసుకుంటున్నారని అన్నారు. వాటి వల్ల జీవితాలు నాశనం అవుతాయని చెప్పారు. వాటికి దూరంగా ఉండాలని అన్నారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని చెప్పారు. మత్తు పదార్థాల వలన జీవితం వృధా అవుతుందని హెచ్చరించారు. చట్టాలపై అవగాహన ఉంటే న్యాయం పొందవచ్చని అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్, విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వైసిపి బలోపేతానికి కృషి చేయాలి

ప్రజాశక్తి - యద్దనపూడి

మండలంలోని యద్దనపూడి, యనమదల, సూరవరపుపల్లి, అనంతవరం గ్రామాల్లో వైసిపి నియోజకవర్గ ఇంచార్జి గాదె మధుసూధనరెడ్డి ఆ పార్టీ గ్రామ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకుల సమావేశంలో మాట్లాడారు. అనంతవరంలో ఏర్పాటు చేసిన సమావేశానికి వైసిపి మండల కన్వీనర్ రావూరి వేణుబాబు అధ్యక్షత వహించారు. తాను ఎప్పుడూ నిజమైన కార్యకర్తలకు అండగా ఉంటానని చెప్పారు. తాను కేసులకు భయపడడం జరగదని చెప్పారు. మండల కన్వీనర్ రావూరి వేణుబాబు మాట్లాడుతూ నిజమైన కార్యకర్త ఎవరనేది పార్టీ గమనిస్తూ ఉంటుంది అన్నారు.

బాల్య వివాహాలు అరికట్టాలి

ప్రజాశక్తి - చుండూరు

మండలంలోని మున్నంగివారిపాలెం సచివాలయంలో చుండూరు సిఐ ఎం ఆనందరావు మండలంలో అంగన్‌వాడి కార్యకర్తలకు బాల్య వివాహాల నిరోధంపై అవగాహన కల్పించారు. బాల్య వివాహా లు, ఆడవారి మీద జరుగుతున్న అఘాయిత్యాలు, అత్యాచారాలు గురించి అవగాహన కల్పించారు. గ్రామాల్లో నిత్యం పర్యవేక్షణ ఉండాలని అన్నారు. అత్యవసర సమయాల్లో పోలీసు సహాయం పొందేందుకు టోల్‌ఫ్రీ నంబర్లకు ఫోన్ చేయాలని చెప్పారు.

మహిళ మెడలో బంగారం చోరీ

ప్రజాశక్తి - అద్దంకి

మండలంలోని అత్తులూరివారి వీధికి చెందిన అమరా సుశీల, భర్త శ్రీరాములుతో కలిసి డిసెంబర్ 30న మాధవ స్వామి గుడికి వెళ్లి దర్శనం చేసుకుని తిరిగి ఇచ్చారు. ఆ సమయంలో ఎదురుగా వచ్చిన ఇద్దరు వ్యక్తులు మోటార్ సైకిల్‌పై వచ్చి ఆమె మెడలోని బంగారు గొలుసులు లాక్కొని అక్కడి నుంచి వేగంగా పారిపోయారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా అంబేద్కర్

ప్రజాశక్తి - మార్టూరు

కిసాన్ కాంగ్రెస్ బాపట్ల జిల్లా ఉపాధ్యాక్షులుగా జంగ్రాజుపల్లి అంబేద్కర్ నియమితులయ్యారు. మార్టూరు సమీపంలోని విజయనగర్ కాలనీకి చెందిన ఆయన లా డిగ్రీ పూర్తి చేసి కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. తనపై నమ్మకంతో మాజీ కేంద్ర మంత్రి, ఎపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జెడి శీలం, మస్తాన్‌వలి, పరిశీలకులు గడ్డం పాల్ విజయ్ కుమార్, డిసిసి అధ్యక్షులు ఆమంచి కృష్ణ మోహన్, గంటా అంజిబాబు ఇచ్చిన బాధ్యతలు నిర్వహిస్తానని చెప్పారు.

మాట్లాడుతున్న ఈదర హరిబాబు

ఎన్టీఆర్ కళాపరిషత్ పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి - మేదరమెట్ల

ఒంగోలులో జనవరిలో జరగబోయే ఎన్‌టిఆర్ కళాపరిషత్ పోటీలకు మండలంలోని రావినూతల మహిళా కోలాట బృందం ఎంపికైనట్లు ఎన్టిఆర్ కళాపరిషత్ నిర్వాహకులు, మాజీ శాసన సభ్యులు ఈదర హరిబాబు తెలిపారు. ఆయన మంగళవారం గ్రామాన్ని సందర్శించారు. కోలాట ప్రదర్శన చూసి బృందాన్ని ఎంపిక చేసినట్లు తెలిపారు. మహిళా కోలాట బృందాన్ని అభినందించినట్లు కోలాట నిర్వాహకులు బి దశరథ తెలిపారు. ముందుగా సంక్రాంతి పండుగకు రావినూతలలో, ఆ తరువాత ఎన్టీఆర్ కళాపరిషత్‌లో కోలాట ప్రదర్శన ఉంటుందని తెలిపారు.

నాణేలను తిలకిస్తున్న విద్యార్థులు

ఆసక్తిగా నాణేల ప్రదర్శన

ప్రజాశక్తి - చుండూరు

మండలంలోని ఎడ్లపల్లి ఆలపాటి వెంకటరామయ్య జెడ్‌పి ఉన్నత పాఠశాల ప్లస్ విద్యార్థులకు పురాతన రాజుల కాలం నాటి, వివిధ దేశాల కరెన్సీ, భారత ప్రభుత్వం విడుదల చేసిన నాణెములు, కరెన్సీలను ప్రదర్శించారు. వృత్తిరీత్యా డ్రైవర్‌గా పనిచేస్తూ ప్రవృత్తిగా నాణెములు, కరెన్సీమ సేకరించడం గొప్ప విషయమని హెచ్ఎం కుర్ర శ్రీనివాసరావు అన్నారు. మంగళగిరి ఆర్టీసీ డిపో డ్రైవర్‌గా పనిచేస్తున్న ఆర్ నాగేశ్వరావు అభినందనీయుడని అన్నారు. నాణెములు, కరెన్సీని విద్యార్థులు ఆసక్తిగా తలకించారు. వాటినీ పుస్తకంలో నమోదు చేసుకున్నారు. తెలియని విషయంలు అడిగి తెలుసుకున్నారు. ప్రదర్శన అనంతరం నాణెములు ప్రదర్శించటానికి సహకరించిన ఆర్ నాగేశ్వరావు గారిని హెచ్‌ఎం, ఉపాధ్యాయ సిబ్బంది వెంకటసుబ్బారావు. శ్రీనివాసులు. సామ్రాజ్యం. తిరుపతిరావు, నవీన్ పాల్గొన్నారు.

ఆదిన వెంకటరత్నంకు నివాళులర్పిస్తున్న దృశ్యం

వైసిపి నాయకులు వెంకటరత్నం మృతి

ప్రజాశక్తి - బట్టిప్రోలు

మండలానికి చెందిన వైసిపి సీనియర్ నాయకులు అదిన వెంకటరత్నం ఆరోగ్యంతో మృతి చెందారు. వైసీపీ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్ బాబు వైసీపీ నాయకులతో కలిసి అదిన వెంకటరత్నం మృతదేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. కుటుం సభ్యులకు సాను భూతి తెలిపారు. అశోక్ బాబు తోపాటు పార్టీ పట్టణ అధ్యక్షులు కుందేటి రమేష్, వైసీపీ నాయకులు కౌతరుపు పిచ్చియ్య శాస్త్రి, కౌతరపు శ్రీనివాసరావు,,సయ్యద్ నభి, గాదెల దాసు, పేరికల శ్యాంసుందర్, కుక్కల వెంకట్రామయ్య, వేల్పూరు చిన్నారి, కనపర్తి విక్టర్ రవి, లింగం శ్రీను , కొల్లిపర బుల్లియ్య , కనపర్తి కోటేశ్వరరావు తదితరులు వెంకటరత్నంకు నివాళులర్పించారు.

తాలూకా నుండి డివిజన్ స్థాయికి ఎదిగిన అద్దంకి

ప్రజాశక్తి - పంగులూరు

అద్దంకి కేంద్రంగా రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఇక నుండి అద్దంకి రెవెన్యూ డివిజన్ కానుంది. అద్దంకి, దర్శి నియోజకవర్గాల పరిధిలోని 10 మండలాలు కలిపి రెవెన్యూ డివిజన్ కేంద్రంగా అద్దంకి నిలవనుంది. ఎంతో చారిత్రాత్మకంగా, రాజకీయంగా పేరుగాంచిన అద్దంకిని పరిశీలిస్తే 1985కు ముందు తాలూకా కేంద్రంగా ఉంది. ఈ తాలూకా కేంద్రంలో ప్రస్తుతం అద్దంకి, కొరిశపాడు, పంగులూరు మండలాల తోపాటు చుట్టుపక్కల కొన్ని గ్రామాలు అద్దంకి తాలూకాలో ఉండేవి. తాలూకా కేంద్రంగా ఉండటంతో పాటు రాజకీయంగా అద్దంకి బలమైన రాజకీయ కేంద్రంగా ఉండేది. ఇక్కడ బలమైన రాజకీయాలు నడిచేవి. అంతకు ముందు రెడ్డి రాజుల రాజ్యానికి కేంద్రంగా పనిచేసిన వారసత్వాన్ని పునికిపుచ్చుకొని ఉంది. ఇక్కడ పనిచేసిన రాజకీయ నాయకులు జిల్లా వ్యాప్తంగా ప్రాధాన్యతను సంతరించుకున్నారు. ఇదే కోవలో ప్రస్తుతం శాసన సభ్యుడిగా ఉన్న మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఉమ్మడి ప్రకాశం జిల్లాలో తన ప్రభావాన్ని చాటుకుంటున్నారు. ఈ క్రమంలోనే అద్దంకి నియోజకవర్గంను తిరిగి ప్రకాశం జిల్లాలో చేర్చాలని ఇక్కడి ప్రజల కోరికను తన కృషితో సాధించారు. అద్దంకి నుండి ప్రకాశం జిల్లా కేంద్రమైన ఒంగోలుకు, పలనాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటకు, గుంటూరు, విజయవాడ, హైదరాబాదు, తిరుపతి, శ్రీశైలం వంటి ప్రధాన నగరాలకు రవాణా సౌకర్యం ఉంది. భక్తులకు ఎంతో ప్రీతి పాత్రమైన సింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం, లక్ష్మీనరసింహస్వామి దేవాలయాలు ఉన్నాయి. భువనాసి జలాశయం ఈ ప్రాంతంలో ప్రసిద్ధి చెందింది. పక్కనే జీవనది లా ప్రవహించే గుల్లకమ్మ ప్రవహిస్తూ ఉంటుంది. వేలాది కార్మికులకు ఉపాధి కల్పించే ఇటుక బట్టీలు ఇక్కడ ప్రధానమైన ఉపాధి అవకాశాలుగా ఉన్నాయి. దశాబ్ద కాలం క్రితం మేజర్ పంచాయతీ నుండి నగర పంచాయతీగా మారిన అద్దంకి పట్టణం అభివృద్ధి చెందుతుంది. ఈ పట్టణంలో నామ్ జాతీయ రహదారి, పట్టణం వెలుపలుగా బెంగళూరు జాతీయ రహదారి వెళుతున్నాయి. చుట్టుపక్కల 120 గ్రామాలకు కేంద్రంగా ఉన్న అద్దంకిని రెవెన్యూ డివిజన్ కేంద్రంగా చేయటం ఎంతో ప్రాధాన్యత సంతరించుకుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం గత నెల 27న జిల్లాల పునరువిజన, రెవెన్యూ డివిజన్లో ఏర్పాటుపై నోటిఫికేషన్ విడుదల చేసింది. ఏదేమైనా అద్దంకి నియోజకవర్గం ప్రకాశం జిల్లాలో తిరిగి కలపటం, అద్దంకి రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు కావడం ఈ ప్రాంత ప్రజలకు ఆనందాన్ని కలిగిస్తోంది. ఈనెల 31న బుధవారం అద్దంకి రెవెన్యూ డివిజన్ కార్యాలయం అద్దంకిలో ప్రారంభం కానుంది.

అద్దంకి పట్టణం వ్యూ

రంగస్థల నటులు 'రేబాల'కు నివాళి

ప్రజాశక్తి - అద్దంకి

రేబాల రమణ

తెలుగు రాష్ట్రాల కళామతల్లి ముద్దుబిడ్డ, స్త్రీ పాత్రధారి, రంగ స్థలం సింగం రేబాల రమణ 30వ వర్ధంతి సందర్భంగా రంగస్థల కళాకారులు మంగళవారం నివాళులర్పించారు. పద్మశ్రీ స్థానం నరసింహారావు తరువాత స్త్రీ పాత్ర పోషణలో ప్రఖ్యాతి నార్జించిన వ్యక్తి రమణ అంటే అతిశక్తి లేదని స్త్రీ పాత్రలో సహజ తత్వాన్ని ప్రదర్శించి ప్రేక్షక హృదయాలు పరవశింపజేసినాడని బండారు ఆనందరావు తెలిపారు. నెల్లూరు జిల్లాలో పుట్టినప్పటికీ ప్రకాశం జిల్లాలోనే ఎక్కువ ప్రదర్శనలు ఇచ్చారని అన్నారు. బండారు రామారావు వీరికి స్వయానా బావ కావడం విశేషం. పల్నాటి యుద్ధంలో నాగమ్మగా, బాలనాగమ్మలో సంగుగా, చింతామణిలో చింతామణిగా, శ్రీకృష్ణ తులాభారంలో సత్యభామగా, సత్య హరిచంద్రలో చంద్రమతిగా ఎన్నో పాత్రలు ధరించిన ఘనత బండారు రమణదేనని అన్నారు. మహిళలు కూడా అసూయపడే విధంగా పాత్రను ధరించిన మహా నటుడని అన్నారు. కవులు, కళాకారుల చేత మనలో పొంది ఎంతోమంది ముఖ్యమంత్రుల చేత పురస్కారాలు అందుకున్న మహానటుడు రమణని కొనియాడారు. రమణ నటనను చూసి కేంద్ర ప్రభుత్వం కళా ప్రవీణ బిరుదు ఇచ్చి కేంద్ర ఫేలోషిప్‌తో సత్కరించిన ఘనత ఆయనదేనని అన్నారు. డిసెంబర్ 31న 1996లో కాణిపాకం డ్రామాకు వెళ్తూ ప్రమాదంలో మరణించారని గుర్తు చేశారు.

వైసిపి లోకి ఆహ్వానిస్తున్న అశోక్ బాబు

వైసీపీలో యువకుల చేరిక

ప్రజాశక్తి - వేమూరు

యువకులు మంగళవారం వైసిపి తీర్థం పుచ్చుకున్నారు. చుండూరు మండలం చినపరిమికి చెందిన పలువురు యువకులు చంద్రబాబు నాయుడు అబద్ధపు హామీలు నమ్మి మోసపోయామని వైసీపీ అధ్యక్షులు తమ్మా పాములరెడ్డి ఆధ్వర్యంలో వైసీపీలో చేశారు. వైసీపీ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్ బాబు వైసీపీ కండువా కప్పి స్వాగతం పలికారు.

పోలీసులు అప్రమత్తం

ప్రజాశక్తి - అద్దంకి

నూతన సంవత్సర వేడుకలు అర్ధరాత్రి వేళ రోడ్లపై వేడుకలకు అనుమతి లేదని సిఐ ఎ సుబ్బరాజు తెలిపారు. ఈ నెల 31న రాత్రి అద్దంకి పట్టణంలో ముమ్మర గస్తీ నిర్వహించారు. మైనర్ పిల్లలకు బైకులు ఇస్తే వారి తల్లితండ్రులే బాధ్యులని తెలిపారు.

విద్యార్థులకు రూ.50 వేల ఆర్థిక సాయం

ప్రజాశక్తి - అద్దంకి

సమాజంలో విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న బండి సాహితి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బండి అశోక్‌రెడ్డి నేతృత్వంలో ఆర్థిక ఇబ్బందులతో బీటెక్ చదువుతూ ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న రిజ్వాన్, షావింగ్ అనే ఇద్దరు విద్యార్థులకు రూ.50 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. పట్టణంలోని రామ్ నగర్ వద్ద అందజేశారు. పేద కుటుంబాల నుంచి వచ్చిన బీటెక్ విద్యార్థులకు నగదు సహాయం అందించారు. కుటుంబ ఆర్థిక పరిస్థితి బలహీనంగా ఉండటంతో విద్య కొనసాగించడం కష్టంగా మారిన సమయంలో ట్రస్ట్ సహాయం చేయడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ బండి అశోక్‌రెడ్డి మాట్లాడుతూ విద్యే సమాజ అభివృద్ధికి మూలాధారం, ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఏ విద్యార్థి చదువు ఆగకూడదని, పేద విద్యార్థులకు అవసరమైన సహాయం అందించడం తమ ట్రస్ట్ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఆర్థిక సహాయం పొందిన విద్యార్థులు తమ చదువు నిరంతరంగా కొనసాగించగలరని పేర్కొన్నారు. కార్యక్రమంలో డాక్టర్ ఐకెవి ప్రసాద్, ప్రొఫెసర్ మస్తాన్, అబ్దుల్ కలాం వాకర్స్ గ్రూప్ సభ్యులు ఆజాద్ తోపాటు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేస్తున్న ట్రస్టు ప్రతినిధులు

రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్

ప్రజాశక్తి - నగరం

తఎస్పీ ఉమామహేశ్వర్ రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ప్రతి ఒక్కరూ సత్ప్రవర్తనతో జీవించాలని చెప్పారు. చట్టాన్ని గౌరవించాలని సూచించారు. ప్రజాశ్రేయస్సే పోలీసు వ్యవస్థ ప్రథమ లక్ష్యమని, శాంతి భద్రతల పరిరక్షణే తమ ధ్యేయంగా పనిచేస్తున్నామని తెలిపారు. మహిళల భద్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని చెప్పారు. పోక్సో కేసులు ఉన్నవారిపై నిఘా కొనసాగిస్తామని అన్నారు. మహిళలు, బాలికల రక్షణ కోసం శక్తి టీంఉల ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గంజా నియంత్రణలో ఉందని, అక్రమ రవాణా, వినియోగంపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టామని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు అవగాహనతో పాటు కఠిన చర్యలు అమలు చేస్తున్నామని అన్నారు. ప్రజలకు పోలీసు సేవలు మరింత చేరువ కావాలని సూచనలు చేశారు. కార్యక్రమంలో డీఎస్పీ అవల శ్రీనివాసరావు, ఎస్ఐ బండ్ల భార్గవ్ పాల్గొన్నారు.

కౌన్సిలింగ్ ఇస్తున్న ఎస్పి ఉమామహేశ్వర్

మొక్కజొన్నలో సస్య రక్షణ చర్యలు

ప్రజాశక్తి - బల్లికురవ

మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు వ్యాప్తి ఆరంభమైందని, దీని నివారణకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని ఎఒ పి శ్రీనివాసరావు రైతులకు సూచించారు. మండలంలోని బల్లికురవ, గుంటుపల్లి గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఆయా గ్రామాలకు చెందిన రైతులతో కలిసి మొక్కజొన్న పంట పరిశీలించారు. రబీ మొక్కజొన్న తొలిదశ నుంచే కత్తెర పురుగు ఆశిస్తుందని, తల్లి రెక్కల పురుగు లేత మొక్కలపై పెట్టిన గుడ్లు పగిలి లద్దె పురుగులుగా మారి, గుంపులు గుంపులుగా ఆకుల మీద పత్రహరితాన్ని గోకి తింటూ రంధ్రాలు చేస్తాయని తెలిపారు. ఈ పురుగు నివారణకు క్లోరాంట్రోనిలిప్రోల్ లేదా ఇమామెక్టిన్ బెంజోయెట్ నీటిలో కలిపి పిచికారి చేయాలని తెలిపారు. ప్రకృతి వ్యవసాయం అలవాటు చేసుకోవడం ద్వారా తక్కువ ఖర్చుతో ఆరోగ్యవంతమైన దిగుబడులు వస్తాయని చెప్పారు.

రైతులకు సూచనలు చేస్తున్న ఎఒ శ్రీనివాసరావు

స్టేడియం పరిశీలిస్తున్న చీరాల ఆర్డిఓ చంద్రశేఖర నాయుడు

ఆర్‌డిఓ కార్యాలయానికి స్థల పరిశీలన

ప్రజాశక్తి - అద్దంకి

నూతన ఆర్డీఓ కార్యాలయం ఏర్పాటుకు చీరాల ఆర్డిఓ చంద్రశేఖర నాయుడు, తహశీల్దారు శ్రీ చరణ్ సింగరకొండ సమీపంలోని మినీ స్టేడియంలో గదులను మంగళవారం పరిశీలించారు. జనవరి 1 నుండి ఆర్డీఓ కార్యాలయం ఏర్పాటు కానున్నదని తెలిపారు. దర్శి నియోజకవర్గంలోని ఐదు మండలాలతో పాటు అద్దంకి నియోజకవర్గంలోని 5 మండలాలు కలిపి 10 మండలాలతో ఆర్డిఓ కార్యాలయం ప్రజలకు సేవలు అందించనున్నట్లు తెలిపారు. అద్దంకిని ప్రకాశం జిల్లాలో కలపడం, రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తూ సిఎం చంద్రబాబునాయుడు అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సమావేశంలో వివరాలు వెల్లడించారు.

ఆలయానికి విరాళం అందజేత

ప్రజాశక్తి - అద్దంకి

సింగరకొండ ఈ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం గర్భాలయానికి చుట్టూ స్టీల్ గ్రిల్ నిర్మించడానికి కొరిశపాడు మండలం రావినూతల గ్రామానికి చెందిన గన్నవరపు జీవరత్నం, సులోచన దంపతులు రూ.1.07లక్షలు దేవస్థానం కార్య నిర్వహణ అధికారి మదమంచి తిమ్మనాయుడుకు చెక్కు రూపంలో మంగళవారం అందించారు.

దర్శనం చేసుకుంటున్న భక్తులు

ముక్కోటి సందర్భంగా ఉత్తర ద్వార దర్శనం

ప్రజాశక్తి - అద్దంకి

మండల, గ్రామీణ ప్రాంతాల్లోని దేవాలయాల్లో ముక్కోటి ఏకాదశి సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపారు. పట్టణంలోని పలు శివాలయాలు, కాకానిపాలెంలోని రంగనాయక స్వామి దేవస్థానంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వార దర్శన ఏర్పాట్లు చేశారు. సింగరకొండపై వేంచేసిన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి, శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానాల్లో భక్తులు ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. దేవస్థానం కార్యనిర్వాహణ అధికారి మధుమంచి తిమ్మనాయుడు దంపతులు, దాతలు ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారిని చీరాల ఆర్డీఓ చంద్రశేఖర్ నాయుడు, తహశీల్దారు శ్రీ చరణ్ దర్శించుకున్నారు. కార్యక్రమంలో లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం చైర్మన్ గుంజి శ్రీనివాసరావు, ఇఒ మద్దినేని శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వారానికి ఐదు పని దినాలు

ప్రజాశక్తి - అద్దంకి

వారానికి ఐదు పనిదినాలు, 12వ ద్వైపాక్షిక ఒప్పందం, 9వ ఉమ్మడి ఒప్పందంలోని నిబంధనలు అమలు, అనే మన అత్యవసర డిమాండ్లను పరిగణనలోకి తీసుకోవడంలో జరుగుతున్న అనవసరమైన జాప్యానికి వ్యతిరేకంగా ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ 'వారానికి 5 పని దినాలను' సిఫార్సు చేసినప్పటిక అవి అమలు జరగటం లేదని అన్నారు. నిరసనలో 'యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్' దేశవ్యాప్తంగా ఉన్న బ్యాంక్ ఉద్యోగులు, అధికారులకు ఇచ్చిన పిలుపు మేరక 30న దేశవ్యాప్తంగా అన్ని కేంద్రాల్లో నిరసన తెలిపినట్లు ఎస్‌బిఐ బ్యాంకు ఉద్యోగులు తెలిపారు.

మార్కాపురం జిల్లా ఏర్పాటు చేస్తూ..

జీవో ఎంఎస్. నెం.524 జారీ

నిర్వాసితుల కాలనీలో కలెక్టర్ తాత్కాలిక కార్యాలయం

ప్రజాశక్తి-మార్కాపురం

రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 29న జరిగిన రాష్ట్ర కేబినెట్లో ఏపీ జిల్లాల పునర్విభజన ప్రతిపాదనలకు ఆమోదం తెలపడంతో నూతనంగా మార్కాపురం జిల్లా ఏర్పాటు చేస్తూ మంగళవారం ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి. సాయిప్రసాద్ జిఓ ఎంఎస్. నెం.524ను జారిచేసినట్లు జిల్లా కలెక్టర్ శ్రీ పి. రాజాబాబు నేడొక ప్రకటనలో తెలిపారు. మార్కాపురం, కనిగిరి రెవెన్యూ డివిజన్లగా, 21 మండలాలతో ఈ నెల 31వ తేదీ నుండి నూతనంగా మార్కాపురం జిల్లా ఏర్పాటు కానున్నట్లు ఆయన తెలిపారు. మార్కాపురం పట్టణంలోని తర్లుపాడు రోడ్డు గల రిహబిటేషన్ అండ్ రీ సెటిల్మెంట్ కాలనీలో గల భవనంలో ఈనెల 31 నుండి మార్కాపురం జిల్లా కలెక్టర్ వారి తాత్కాలిక కార్యాలయాన్ని ఏర్పాటుచేసుకొని పరిపాలనా వ్యవహారాలు నిర్వహించాలని ఉత్తర్వులు జారి చేసినట్లు జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. .

ప్రభుత్వ వైద్యశాలల్లో

నాణ్యమైన వైద్య సేవలు అందించాలి..

రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండ్యన్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ప్రభుత్వ వైద్యశాలల్లో ప్రజలకు నాణ్యమైన వైద్యసేవలు అందించాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్ వీరపాండ్యన్ తెలిపారు. బాపట్ల మండలం వెదుళ్ళపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని రాష్ట్ర కమిషనర్ వీరపాండ్యన్, కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ కలిసి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని కమిషనర్ అన్నారు. దాదాపు రెండు గంటలకు పైగానే ఆ పిహెచ్సిలోనే తనిఖీలు నిర్వహించారు. ఓ.పి. ఆన్లైన్ రిజిస్ట్రేషన్, యాప్ పని తీరు అడిగి తెలుసుకున్నారు. తదుపరి డాక్టర్ వద్ద రోగులు పొందుతున్న వైద్యం, రక్త నమూనాలు, ల్యాబ్లో రక్త పరీక్షల నిర్వహణను పరిశీలించారు. అక్కడికి వచ్చే రోగులకు ఏ.ఎన్.ఎం.లు అందిస్తున్న సేవలు, ఔషధాల పంపిణీ, వైద్యపరీక్షలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. 'డి చంద్రమోహన్' అనే వ్యక్తి

హాస్పిటల్లో పరిశీలిస్తున్న కమిషనర్ వీరపాండ్యన్

వైద్య పరీక్షలకు రాగా అతని పేరు రిజిస్ట్రేషన్ ప్రారంభం నుంచి వైద్యం ముగిసే వరకు ఆయన పక్కనే ఉండి.. వైద్యం ఎలా అందుతుందని నిశితంగా పరిశీలించారు. వైద్య ఆరోగ్యశాఖలో అమలయ్యే వివిధ యాప్ల పనితీరుపై ఆరా తీశారు.

రోగులకు అవసరమైన ఔషధాలను వైద్య అధికారులు సిద్ధంగా ఉంచుకోవాలని రాష్ట్ర కమిషనర్ వీర పాండ్యన్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ సూచించారు. ప్రస్తుతం ప్రభుత్వ వైద్యశాలలో 214 రకాల ఔషధాలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. వాటిని జాగ్రత్తగా వినియోగించుకోవాలన్నారు. రోగులకు ఔషధాల పంపిణీ, నిల్వలను ఆయన పరిశీలించారు. కుష్టి రోగులకు పంపిణీ చేస్తున్న ఔషధాల దస్త్రాన్ని పరిశీలించారు. ఔషధాల గడువు తేదీలు, నిల్వలపై ఆరా తీశారు. పిహెచ్సి వైద్య సిబ్బంది ఆన్ లైన్ లో వేస్తున్న ఎఫ్ ఆర్ ఎస్ హాజరును పరిశీలించారు. ఒక్కొక్కరిని పిలిచి వారి పనితీరుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. పిహెచ్సి లోని వివిధ విభాగాలకు చెందిన అన్ని దస్త్రాలను పరిశీలించారు. వారి వెంట జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ విజయమ్మ, బాపట్ల ఆర్డిఓ పి గ్లోరియా, ఎన్టీఆర్ వైద్య ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ ప్రవీణ్, వైద్య అధికారులు ఉన్నారు.

ఒక్క రోజే 98 శాతం పంపిణీ లక్ష్యం

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

నూతన సంవత్సర వేడుకల పేరుతో రాష్ట్ర ప్రభుత్వం యన్.టి.ఆర్. భరోసా పెన్షన్ల పంపిణీని ఒక రోజు ముందుకు తెచ్చింది. జనవరి 1వ తేదీకి బదులుగా డిసెంబర్ 31న పెన్షన్లు ఇంటింటికీ పంపిణీ చేయాలని నిర్ణయించింది. దీంతో జిల్లా యంత్రాంగంపై ఒక్కరోజులోనే భారీ బాధ్యత మోపబడింది. ప్రకాశం జిల్లాలో మొత్తం 2,62,576 మంది పెన్షన్ లబ్ధిదారులకు రూ.125 కోట్ల 2 లక్షలా 5 వేలా 500 రూపాయలు విడుదల చేశారు. డిసెంబర్ 31 ఉదయం 6.30 గంటల నుంచే గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది, ఇతర ప్రభుత్వ ఉద్యోగుల ద్వారా పెన్షన్ పంపిణీ ప్రారంభించాలని ఆదేశాలు జారీ అయ్యాయి. అయితే ఒక్కరోజులోనే 98 శాతం పెన్షన్ పంపిణీ పూర్తి చేయాలన్న లక్ష్యం సిబ్బందిపై ఒత్తిడి కాదా? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

నేడు పింఛన్లు పంపిణీ

- జిల్లాలో 2,25,485 మందికి రూ.96.57 కోట్లు పంపిణీకి చర్యలు
- కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న యన్టిఆర్ భరోసా పింఛన్లు గురువారం పంపిణీ చేయనున్నట్లు కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు 2026 జనవరి 1 వ తేదీ నూతన సంవత్సరం కారణంగా ఆ రోజు పంపిణీ చేయవలసిన ఫించన్లను ఈ నెల 31న ఉదయం 7 గంటల నుండి పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. బాపట్ల జిల్లాలో జనవరి లో 2,25,485 మందికి వివిధ రకాల ఫించన్దారులకు రూ.96.57 కోట్లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ నెల 30న సచివాలయ సిబ్బంది బ్యాంకు ల నుండి నగదు డ్రా చేసుకోవాలని ఆదేశాలు జారీ చేయడం జరిగిందని, ఈ నెల 31నే వంద శాతం ఫించన్లు పంపిణీకి అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, అనివార్య కారణాల వలన 31న తీసుకోని వారికి 2వ తేదీన పంపిణీ చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు కలెక్టర్ వినోద్ కుమార్ తెలియజేశారు.

రెవెన్యూ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ

అధికారులకు కలెక్టర్ పి.రాజాబాబు ఆదేశం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ప్రజా విజ్ఞప్తుల పరిష్కార వేదికలో అత్యధికంగా రెవెన్యూ సమస్యలపై అర్జీలు వస్తున్న నేపథ్యంలో క్షేత్ర స్థాయిలో రెవెన్యూ అధికారులు రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ చూపాలని కలెక్టర్ పి.రాజాబాబు, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి కలెక్టర్ పి.రాజాబాబు, రెవెన్యూ డివిజనల్ అధికారులు, తహశీల్దార్లు, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి రెవెన్యూ అంశాలు, కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ, రేషన్ షాపుల తనిఖీలు, దీపం.2 పథకం అమలు, ధాన్యం సేకరణ, రెవెన్యూ రాబడి, నీటి ఆడిటింగ్, నీటి బడ్జెట్. భూగర్భ జలాల వాస్తవ తనిఖీ మరియు నీటి వనరుల విశ్లేషణ, కేంద్ర ప్రాయోజిత పథకాల పనుల పురోగతి, గృహ నిర్మాణాల పురోగతి తదితర అంశాలపై సమీక్షించి తగిన సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. తొలుత రెవెన్యూ అంశాలపై కలెక్టర్ సమీక్షిస్తూ, ప్రజాసమస్యల పరిష్కారానికి ముఖ్యంగా రెవెన్యూ సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందన్నారు. అందులో భాగంగా ఈ నెల 29 నుండి రెవెన్యూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ క్లినిక్ల ఏర్పాటుకు శ్రీకారం చుట్టామన్నారు. క్షేత్ర స్థాయిలో రెవెన్యూ

వీడియోకాన్ఫరెన్స్లో మాట్లాడుతున్న కలెక్టర్ రాజాబాబు

అధికార యంత్రాంగం అదే దక్షతతో వ్యవహరించాలన్నారు. పిజిఆర్ఎస్ కార్యక్రమానికి వస్తున్న అర్జీలలో సుమారు 70 శాతం మేర రెవెన్యూ సంబంధిత అంశాలపైనే వస్తుంటాయని, సంబంధిత రెవెన్యూ అధికారులు ఈ అంశంపై ప్రత్యేక దష్టి సారించి నిర్ణీత గడువులోపు వచ్చిన అర్జీల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. జిల్లాలో కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాల లో చేపట్టిన పనులపై సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు ప్రత్యేక దష్టి సారించి త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్, ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. వీడియో సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి బి.చినఓబులేసు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు శ్రీధర్ రెడ్డి, జాన్సన్, మాధురి, కళావతి, కుమార్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఐదు రోజులే పనిదినాలు అమలు చేయాలి

బ్యాంకు ఉద్యోగుల నిరసన

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

వారానికి ఐదు రోజులు మాత్రమే బ్యాంకు పని దినాలుగా అమలు చేయాలన్న డిమాండ్ తో యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ ఎంప్లాయిస్ యూనియన్ (యూఎఫ్బీయూ) ప్రకాశం జిల్లా యూనిట్ ఆధ్వర్యంలో బ్యాంకు ఉద్యోగులు, అధికారులు నిరసన చేపట్టారు. మంగళవారం నాడు నెల్లూరు బస్టాండ్ సమీపంలోని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రధాన కార్యాలయం ఎదుట ఈ కార్యక్రమం నిర్వహించారు. పలు బ్యాంకులకు చెందిన సిబ్బంది, అధికారులు పాల్గొని నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో యూఎఫ్బీయూ కన్వీనర్ రాజీవ్ రథన్, బ్యాంక్ ఆఫ్ బరోడా ప్రతినిధి సుబ్బారావు, ఇండియన్ బ్యాంక్ ప్రతినిధి ఉమాశంకర్, కెనరా బ్యాంక్ ప్రతినిధి ఎస్.కే. హసన్, యూనియన్ బ్యాంక్ ఆఫీసర్స్ యూనియన్ ప్రతినిధి రాజేష్ ఖన్నా పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న బ్యాంకు ఉద్యోగులు